
REGISTER No. M. 1118. సాలు 1-కి రూ. 24-0-0. విడిపత్రిక 1-కి 0-1-6.



ప్రతిదినము ప్రకటింపబడును

Post Box No. 212. Telephone No. 2544

సంపుటము ౧౭ Vol. 17

చెన్నపట్టణము 1930-వ సం॥ జనవరినెల 18-వ తేది శనివారము
MADRAS, SATURDAY, 18th JANUARY 1930
శ్రీ శుక్లనామ సంవత్సర పుష్యమాస ౭ వాబి చవితి

సంచిక ౨౪౩ No 243

చెన్నపురి బజారు ధరలు

1930 సం॥ జనవరినెల 18-వ తేది శనివారము

1. ధాన్యములు

[illegible]

[illegible] ,, వ 45 [illegible] రు	12 8 0	18 4 0
[illegible] ,, డిటో 42	,, 13 8 0	14 0 0
[illegible] ,, డిటో 46	,, 16 0 0	17 0 0
రాగులు రా. 164 బస్తా 1-కి	,, 11 0 0	12 0 0
[illegible] ,,	,, 19 0 0	20 0 8

2. ధాన్యము పప్పులు

కందులు బస్తా 1-కి ర 205	,, 16 0 0	10 7 0
సెనగలు ,, డిటో	,, 17 0 0	19 0 0
పెసలు ,, డిటో	,, 14 0 0	16 0 0
మినుములు ,, డిటో	,, 17 8 0	18 0 0
ఉలవలు ,, ర 195	,, 8 4 0	8 8 0

3. నూనెవస్తువులు

నువ్వులనూనె కా 1-కి	,, 110 0 0	118 0 0
[illegible] కు 1-కి	,, [illegible] 0 0	19 0 0
[illegible] సెనగపప్పు కా 1-కి	,, 41 0 0	48-0-0
[illegible] సెనగనూనె [illegible] కా 1-కి రు.95 [illegible] 89		
ఆముదము కా 1-కి	100 0 0	108 0 0

4. చిల్లరవస్తువులు

చాయపసుపు కా 1-కి	. 108 0 0	110 0 0
[illegible] పసుపు ,,	60 0 0	65 0 0
మిరపకాయలు (గుంటూరువి) కా 1-కి	98 0 0	112 0 0
ధనియాలు ,, కా 1-కి	38 0 0	42 0 0
గుంటూరు పొగాకట్టు [illegible] 1-కి రు 40 45		
బెల్లము కా 1-కి	రు 38 0 0	49 0 0
[illegible] బస్తా 1-కి	,, 23 15 0	24 2 0
చింతపండు కా 1-కి	,, 28 0 0	88 0 0

5. [illegible]

కర్పూరం కా 1-కి	,, 80 0 0	81 0 0
[illegible]	,, 26 0 0	81 0 0
[illegible]	,, 28 0 0	81 0 0

6. నూలు

నం 20 [illegible]	రు 7 12 0
నం 6 ,, [illegible]	,, 4 9 0
నం 24 ,, [illegible]	,, 5 10 0
నం 40 [illegible] 10 [illegible]	,, 10 0 0
నం 20½ [illegible]	,, 6 14 0
నం 40 [illegible]	,, 8 14 0
నం 4 [illegible]	,, 4 8 0
44 [illegible]	,, 5 2 8

7. లోహములు

[illegible] 100 తులం 1-కి	రు 51 6 0	రు 52 0 0
[illegible] తులం 1-కి	,, 21 13 0	22 0 0
[illegible] 1-కి		18 6 9
[illegible] కా 1-కి	,, 244 0 0	246-0-0
[illegible] కా 1-కి	,, 880-0-0	882-0-0

8. రంగులు

[illegible]

	[illegible] 1-కి [illegible] 200	రు 47 0 0
,,	[illegible] 1 [illegible]	1 10 0
,,	14 రకాలు	1 10 6
,,	28 రకాలు	1 9 0
,,	56 రకాలు	1 8 6
,,	1 [illegible]	1 8 0
[illegible] (టిన్ల రత్న)		8 4 0
[illegible] 8		1 6 0
[illegible] 4		1 1 0

లాహోరుకాంగ్రెసుమహాసభ

గాంధిమహాత్ముని నిరుపమానకార్యపటుత్వము

శ్రీమతి మీరాబాయిగారు పాశ్చాత్యనాగరికతను భోగములనుత్యజించిన సోదరీమణి

లాహోరులో కాంగ్రెసు మహాసభ ముగిసినది. లాలాలజపతిరాయినగరమున నిర్మింపబడిన తాత్కాలికశిబిరము లన్నియును తీసివేయబడెను. 15 రోజులపాటు వేళపట్టున నిద్రాహారములు లేకుండ పనిచేసి అలసిపోయిన నాయకు లందరును స్వల్పకాలము విశ్రాంతినొందుట కవకాశము లభించినది.

ఈ నాయకులలో మహాత్ముని పైననే భార మత్యధికముగా పడియుండినందున యీ విశ్రాంతి మహాత్మునికే అత్యావశ్యకమై యున్నది. మహాత్ముడు విసుగును వేసటయును లేకుండ కాంగ్రెసు మహాసభ ముగియు వరకునుగూడ మిక్కిలి దీక్షతో పనిచేసెనుగాన నతడే నియంత డైరెక్టరు అని అందరుననసాగిరి. అత్యధికముగ బాధ్యత మహాత్ముని పైననే పడినది. ఆ రోజులలో ప్రతిదినమును రాత్రి 12 గంటలవరకునుగూడ మహాత్ముడు పనిచేయుచునే యుండినను వేకువను 4 గంటలకు సరిగా లేచుచునే యుండెను.

ఉదయము నిద్రనుండి లేచిన వెంటనే దైవప్రార్థన అల్పాహారము, కొంత వ్రాతపని, శిబిరసంచారము, పిమ్మట 2 గంటలసేపు యితర నాయకులతో నాలోచించుట మున్నగు పనులను మహాత్ముడు ఉదయము 9 గంటలవరకును చేయుచుండెను. అటుపిమ్మట భారతి కాంగ్రెసు కార్యనిర్వాహకసభకును అఖల స్థాయిసంఘసభకైనను లేక మహాసభకైనను మహాత్ముడు వెళ్లుచుండెడివాడు. ఈ మధ్యను కలిగెడు తీరికలో లెక్కలేక యితరసభలలో అధ్యక్షత వహించుటయో లేక ఉపన్యసించుటయో తప్పనిసరి యగుచుండెను. మధ్యమధ్య వలంటీరుదళములను పరిశీలించుచుండెను. ఇంతలో ప్రతినిధులు, విలేఖరులు, అమెరికాదేశములనుండి వచ్చిన పాంథులు మున్నగువారు మహాత్ముని చుట్టుముట్టు చుండుటచే వారితో సంభాషించుచుండెను. మహాత్ముడు స్థాయిసంఘసభలో లేకున్నచో నొక పనియును జరిగెడిదికాదు. మహాత్ముడు బలపరచినచేగాని ఏతీర్మానమును అమోదింపబడునను నమ్మకము లేకుండెను. మహాత్ముడు నోటితో ప్రసంగించుచున్నపుడు గూడ చేతులతో తకిలిని త్రిప్పుచునే యుండెను. ఏకకాలమున రెండు పనులను గూడ నతడు అద్భుతముగానే జరుపగలుగుచుండెను.

ఇతరరోజులలో మహాత్ముడు ప్రతిదినమును 214 గజములనూలు వడుకుచుండును. కాంగ్రెసు రోజులలోగూడ దాదాపుగా నన్నిగజములు వరకు వడుకుచునేయుండెను. మహాత్మునికి 60 యేండ్లు నిండినవి. ఆలోచించుటలోను, పనిచేయుటలోను జీవితకాలమున మహాత్మునికి కలిగినంతటి కార్యభారము మరెవ్వరికినిగూడ కలిగియుండదు.

ఒకనాడు భారత కార్యసంఘసభ ఒక అరగంట వరకు మాత్రమే విరమింపబడెను. మహాత్ముడు అధ్యక్షుని డేరాలోనుండి వడివడిగా వచ్చుచుండెను. అంతలో చాలమంది మహాత్ముని వెంటబడిరి. వాలంటీరులు వారిని సర్దుబాటు చేయుచుండిరి. "నాకు నిద్రవచ్చుగా నున్నది. అవసరండు" అని మహాత్ముడు తెలుపుచుండెను. మహాత్ముడు తన డేరాకడకు రాగానే ఒకరు సామాన్యముగు నొక మామూలు మడత మంచమును యొండలోనికి లాగెను. అమంచము తిరుచుగా చీదవారు పిచ్చలలో వేసికొని పరుండు మడతమంచము వంటిదే. మధ్యాహ్నమప్పుడు స్వల్పకాలము మహాత్ముడు దానిమీద పరుండి విశ్రాంతి నొందెను. మహాత్ముడు కరం కముఱువిప్పి సంభాషించు వరకును యితర నాయకులు మౌనముతో ప్రక్కగా నిలచి యుండిరి. మహాత్ముడు విశ్రమించు చున్నపుడును గూడ చాలమంది అతని సన్నిధినే యుండురుగాని అప్పుడైన నతనిని యొంటరిగా వదలరు. ఫ్యూటో రావారు వెనుక నిటులనే పడక గదులలోగూడ విందులను చేయుచుండెడివారు.

శ్రీమతి మీరాబాయి

మహాత్ముని పాదముల నొత్తుట

మహాత్ముడు నిద్రింపబోవునప్పుడు శ్రీమతి మీరాబాయి (స్లేడుకన్య) యను ఆంగ్ల సోదరీమణి ప్రతిదినమును మహాత్ముని పాదములకు ఆరికాళ్లకు నెయిరాచి పట్టుచుండును. అందువలన నాడుల కుపశాంతికలుగును. మహాత్ము డెన్నడును పాదరక్షలను ధరింపడు గాన నట్టి పాదసేవ అవసరమే యగుచున్నది. మరల యిరువది నిముసములలోనే మహాత్ముడు ఆలోచన మందిరమున కేగుచుండును.

సబర్మతి ఆశ్రమవాసులలో 15 మంది లజపతి నగరము నకు వచ్చిరి. వారందరిని మహాత్ముని బాబా (బాపూ)

అనగా తంత్రీమునియే పిలిచెదరు. వారందరును గూడ మహాత్మునకట్టి ఉపచారములను చేయుట కెల్లప్పుడును తమ కెపుడు అవకాశము కలుగునాయని నిరీక్షించుచునే యుందురు. వారిలో చాల మంది ఖద్దరు ప్రతిష్ఠానములో పనిచేయుచుండిరి. ముఖ్యముగా మీరాబాయి నే మహాత్ముని పరచర్యను చేయుచుండెను. ఈమె కొలదిగేండ్ల నుండి ఆశ్రమములో నివసించుచున్నది. అంటు మన్న శిష్యులలో పాశ్చాత్య స్త్రీ యీమె యొక్కతెయే. ఈమె గొప్ప నావికాధ్యక్షుని (అడ్మిరల్) యేకపుత్రిక యగుటచే నిదివరకు సకలభోగముల నధికముగా నెటుల నను భవించియుండెనో యిప్పుడటుల సంపూర్ణ వైరాగ్యము నవలంబించి సకల సౌఖ్యములను పూర్తిగా పరిత్యజించెను. ఈ విషయమున సత్యాగ్రహాశ్రమవాసులలో నీమెయే అగ్రగణ్యయని గూడ నిశ్చయముగా చెప్పవచ్చును. ఈ కఠిన నియమాచరణమునందు ఈమెను మించినవారు మహాత్ముడొక్కడేగాని మరెవ్వరును లేరు. పరిశ్రమ, సౌఖ్యత్యాగము, దారిద్ర్యవ్రతము మన్నగు నియమముల నన్నిటిని యీమె చాల శ్రద్ధతో కొనసాగించుచున్నది.

ఆమెతో సంభాషణ:-ఆమె తాను రెండుమూడు సంవత్సరముల క్రిందట సాబర్మతీ తీరమునకు వచ్చి యుంటిని. ఆమె యొక మంచి ఖద్దరు చీరను కట్టుకొనెను కాళ్లకు మేజోళ్లు జోళ్లు మున్నగునవేవియును లేవు. నవనాగరికముగ వెంట్రుకలను తలవెంట్రుకలను పూర్తిగా తీసివేయించుకొనెదరు కనుకనే ఆమెకూడ పూర్తిగా తీసివేయించుకొనినది. కూటుపనులు చేయుటవలన ఆమె అరచేతులు మోటు దేరినవి. ఎండలో తిరుగుచుండుటవలన చేతులును ముఖమును కందబారినవి. ఈమెకు పాశ్చాత్య నాగరకతపట్ల తీవ్రమగు విరసనము కలిగినందువలనే మహాత్ముని శిష్యకోటిలో చేరినది. గాంధి మహాత్ముని యందత్యధికమగు పూజ్యభావముగల పరాసు దేశపు కవి పుంగవుడగు రోమేనురోలండుగారే యీమెకు మొదట మహాత్ముని మహిమను నెరిగించెను.

ఆమె ఆశ్రమమునకు వచ్చినవెంటనే పాశ్చాత్యపద్ధతుల నన్నిటిని త్యజించి భారతీయపద్ధతులనే అవలంబించెను. హిందీ భాష నభ్యసించెను. "ఇప్పుడు నేననుభవించుచున్న మనశ్శాంతిని విమలసౌఖ్యమును ఆంగ్లదేశమందున్నపుడు కుణకాలమైన నే ననుభవించియుండలేదు. నేను నా తల్లికిమాత్రమే లేఖలను వ్రాయుచుందును. ఆమె నాకు ప్రత్యుత్తరములను పంపుచుండును. ఇదితప్ప పాశ్చాత్యదేశముతో నాకిపుడు మరేసంబంధమును లేదు" అని ఆమె నాకెరిగించినవెనుక మీరాబాయి అను మహారాణి శ్రీకృష్ణుని సేవించుటకొరకు సకలవైభవములను పరిత్యజించెను. స్లేడుకన్యకూడ నటులనే సకలవైభవములను పరిత్యజించినందువలనే యీమెకా మహారాణిపేరు పెట్టబడెను.

సబర్మతీ ఆశ్రమమునందు నదికి చిక్కిలి చేరువగానున్న యొక చిన్న కుటీరమున మీరాబాయియును మరియొక భారతీయ పోవరియును నివసించుచుందురు. అందరితోబాటు మీరాబాయికూడ ఉదయమున 4½ గంటలకు నిద్రలేచును. మరల రాత్రి 9 గంటలకు పరుండును. ఆమె తన పనులన్నిటిని తానే చేసుకొనుచు పని నేర్చుకొనుటకు వచ్చిన యితరులగు స్త్రీలకును పురుషులకును పనులను చేయనట్టి పద్ధతుల నేర్పుచుండును. ఇతరవేళలలో మహాత్మునకు పరిచర్య చేయుచుండును. మహాత్ముని వస్త్రములను నదిలో నతికి ఆరవేయుట అతని గదినిశుభ్రపరచి సామానులను సర్దుట మహాత్మునకు వచ్చినయుత్తరములను భారతదేశమందలి నాలుగు దిక్కులకును పంపుటకు సరిగా కట్టలుగ్రిందకట్టుట మున్నగు పనులను ఆమె చేయుచుండును. మహాత్ముడు పడిపిన నూలుతో శ్రీమతి కస్తూరిబాయిగారికి చీరలు మున్నగునవి నేయింపబడును. మహాత్ముడు రైలులో మూడవ తరగతిలోనే ప్రయాణము చేయుచుగాన దూరప్రయాణములు చేయవలసి వచ్చినపుడు మహాత్మునకు పరిచర్య చేయుటకు మీరాబాయి గూడ నతనితోపాటు మూడవ తరగతి పెట్టెలోనే యెక్కును.

"నేటిరాత్రియే మేమిక్కడనుండి బయలుదేరెదము. మేము సబర్మతీ జన రైలులో జయస్కరనమ్ము. మిక్కిలి యెక్కువగా నుండెను. ప్రయాణికులు మహాత్మునిపై పడకుండ చూచుటకు రాత్రియంతయును నే నటునిటు దుముకుచునే యుండవలసి వచ్చినది. అటువంటిలో ఆశ్రమవాసులే యెక్కువగా నుండిరి. నేను గూడ మరల నటులే జరుగదని తలచెదను." అని ఆమె మందహాసముతో నుడివెను. (స్టేట్సుమన్ పత్రికా విలేఖరి.)

కమలా మనోహరులు

(కథా విలేఖరుడు)

నలువది వత్సరముల క్రిందట వసంతపురమను నొక గ్రామమందు నొక బాలయుం గలదు. పదునాల్గు ప్రాయముగల బాలికయును, గ్రామమున నొక శ్రేష్ఠ కాపురమున్న క్షత్రియ కులమునకు చెందిన సాధు విప్రకుటుంబములలో జన్మించెను. కమలా మనోహరు లాజన్మమిత్రులు. వీరి స్నేహ సౌహార్దములు పూర్వజన్మ ఫలమని గ్రామవాసులెల్లరు అనుకొనుచుందురు! ఆటపాటలందును, విద్యాభ్యాసమునను, వారొకరి నొకరు విడిచి యుండు వారుకారు. దేహములు వేరైనను ప్రాణములు వారి కొకటియే! ఒక్కొకసారి వారు, అవలి మామిడితోపులో సెలయేటి యొడ్డున కేగి, పెద్దరాతి పలకమీద కూర్చుండి, భూమ్యాకాశములు తిలకించి, సుఖ సంభాషణములు జరుపుచుందురు.

లోకమున సౌఖ్యము లెంతకాలము నిలుచును? వారి బాల్యదినముల నాటి సంతోషము ఇంకెంతకాలము? కమలకు పండ్రెండు వత్సరములకు పైబడి యీడు నిండుచున్నది. ఒక నాడు మనోహరుని తల్లి కమల తల్లితో వివాహప్రసంగము జరిపెను.

పెండ్లి మిత్రుల యందలి మనోహరమునకు కానందమాయెను. మనోహరుడు వివాహమునకు సిద్ధమైనను, పెండ్లికూతురుకు వరుడుగా దగిన కులము లేదని తెలిసికొని పెద్దలు అంగీకరింపరైరి. కమల పెండ్లి యొక్క యాలోచనలు కమలకు తెలియకుండ, అతని మనస్సు విరసించుటకు గాని, నిజమును చెప్పుటకు గాని, తలిదండ్రులు తలపెట్టుకొనిరి. పసికి మొగ్గవంటి బాలికవారలను చెవి యొగ్గి వినుటకు తల్లి తండ్రులు తలపోసి, కమలకు తమ బంధువులలో నొకనికిచ్చి వివాహము గావించిరి.

పూర్వదినముల ముఖము, ప్రాత స్వప్నములవలె నొక్కొక్కటి పలుమార్లు జ్ఞప్తికి వచ్చుచుండెను. కమల దయగల కాంతుల ప్రభువు స్పర్శనముచే నిట్టూర్పు విడుచుచుండును. పెండ్లి పీటలమీద నుండునప్పుడు, కమల వదన బింబము కళాహీనమై విచార మేఘాచ్ఛాదితమయ్యెను. బాల్యమునుండి మనోహరునితో గల స్నేహము నిమిత్తముగ బాలికల పెదవుల మూయుచుండును. కాని, బాల్య కాపురపు టూహల వలన నొక్కొక్కప్పుడు, లేచి భూమిని చేర్చి, ఆమె గాంభీర్యమును సెగలింప సమాధాన మగు చుండును!

2

అది ప్రాతఃకాలము. వసంతభానుడింక నుదయాద్రి నధిష్ఠింపలేదు. స్వర్ణారామమున చూత వారిజాది వృక్షములు, పూవుల మొలకలను, తొలుతగ తెరచుచున్నవి. విరుల సౌరభ్యమును గాలితెమ్మెరలు ప్రసరించియున్నవి. కోకిలపురులు మంచుపుడు కోకిల క్రాంత్యనాదముతో జనలోకమునకు స్వాగతగీతము పాడుచున్నది. ఆకసమెల్లయు సూర్యోదయ కాంతులు నలుచు, ఆనందవీచికల నోలలాడుచుండెను.

కమల నిషేకమువార్త మీదివరకే జరుగవలసియున్నది. నీలాలకములు కప్పిన సుందరవదనము వంచి, చెట్టు క్రిందకూర్చుండి, తనయాత్మయుతో చింతప్రవాహింపు చిన్నకాలువ పొంగునట్లుగ, దైన్యముగ విలపించెనేమి యా సుందరి యేమో? లోకమెల్ల సౌందర్యమున నోలలాడెడి యీ సుఖభరమయమున నీ కోమలి యిట్లు కుంగుటకు కారణమేమి! సమీపమున నా నీమందకు నీయోపికలేదు? తాను ప్రేయసీ ప్రియులలోని గానించుచున్నాను. అంత తన దుఃఖమింకి ప్రొంగి కన్నీరు కార్తిరనే, "కవి లేక్కాలేదనుకునో రా! నేటితో మన స్నేహ వృక్షమున కాయముక్తి చెల్లిపోయెనుగదా!" యని పలికి, హృదయము శోకపరివశము కాగా, మౌనముద్ర దాల్చియుండెను.

మనోహర మా మాటవిని యిట్లు లోదార్చెను. "కమలా, ప్రాణసఖీ! ఏల నీవు విచారమున మునుగుచున్నావు? నీవంతో, అనవరత సందర్శనమును, నిష్కల్మష హృదయ మాధుర్యము లను లోనగు విలాసములను గనుట పంతులుకు చేకొనిన మిత్రుడు నేను దుఃఖాంతరితమున జత నొందించెదవు? ఓహో, జ్ఞాపకము వచ్చినది! మన ప్రేమ సఖ్యముల కీనాడు ప్రవల విరోధిగ పరిణమించిన ప్రపంచమును జూచి యున్నావు యెట్లు భ్రమపడితివి!" అని పలుకుచు మనోహరుడు, ప్రేయసిని దుఃఖావేశమునుండి తొలగింపబూనిన కాని పంతము పమున దమిలిపోయెను!

ఆయువతీమణి యంతతీవ్ర దుఃఖతో దాముల రోదు ముందిరో తెలియదు. బాలార్కుని యరుణకిరణములు తన శోకతిమిరము తొలగించినట్లుగ దోచి, కమల కనులు విప్పి చూచునప్పటికి, మనోహరు డెచ్చటను గానరాకుండెను!

దూర్వలింబము మునిగ్గ కాంతులతో విరాజిల్లుచుండు నాదుచున్నను, కమల కన్నుల గాదిపనము కాయుచున్నది. గ్రామ్యత కేవల దర్శనమునకై! అసాయంకాలము తొలిసారి మధ్యాహ్న మున కమలకు నలంకారములు చేయుచున్నను, దుఃఖము నను మనమందు చిందునదిరా కమల కారణమెట్టి నొసగుచు మండెను. అప్పడే యింటివారందరు చేయుటచే నలంకరించు కొనమని చెలులు పట్టుపట్టిరి. తరువాత తమ చెలి కపోలముల కాటుకల శోభ్యము చేసి యిడి, కర్ణములను కొరత

ప్పన కమల చేయువాడెను. కన్నుల నీరము నిండుచున్నను, ఎటులోత కెప్పుడున, మనన్ను ముఖమునకు దవిలి యుండును! అది యట్లు తొలగిపోయెను. "ఈశాధవమేయమున సాధించవలసిన యీ సుందరి మూపద్మములను చూచి యిదియున్నది. ఎందులకీ సోగ కనులు పోలియున్నవి? ఈమె హృదయమును భాగ్యలక్ష్మి యుండవలెను. ఇది స్వప్నముగ నే గడిచెనేమో" యనుచు, కుతూహలము నా గోపాలుల దవించుచు యాని దెబ్బతో "ఈ కుద్దరాల దుప్పట కడిరుంది స్రుక్కుల ఫ్రుషైదరు" అని పల్కి, తలలూడలు వంతోను గోలాహలమున నుండుచుపుడు, నాటిరాత్రి యొక్కపారి తోటలోనికి ఏమ్మని కమలకు మెల్లగ చెప్పి నడచిపోయెను.

రిమ్మట తోటలో నాలుకత కమల లిట్లనను. "నీచేయి చూచి పనుమలిని కదా! కల్పవల్లి కల్పించి గాని నీ మనసున లేదా రమ్మనట్లు కాయలేను. ఆ రహస్యము తెలిపితివేని, నీ అభీష్టము నెరవేర్చి, బాధ తొలగించెదను నిజము చెప్పు. నీ హృదయమున పరిపూర్ణుని మీద.. ...."

కమల దాని కోరణమునట్లుగ నిట్లు ప్రత్యుత్తర మిచ్చెను "ఆర్ట్లి తీవ్ర తెంపదమ కృష్ణము చెలరింప హృదికి నందుకు పడవోను. కాళి, యటుచేయుట కదను తప్పనది. రానున్నది నాకు దెలిసినది యున్నది, ఇంక మన మిాలు నానిక కూడదు. అతని పురోహితుడు నారాక కొరకు చూచుచున్నాడు. నన్ను గొంపోవుట కెదుగో మాయమ్మ పిలుచుచున్నది" అనపలికి, చేతి నొక్కివిడి రాలిచి పొమ్మనెను. ఆ సుకీలమైనది శారిచే కంట నీరు రెప్పిన దెబ్బతో విడలిపోయెను.

8

ఆ మధుమాసము వసంతోత్సవమున కమల దూకాల పురణము దవ విలపించని మనుజులు లేరు. "ఏమి ఈ సౌభాగ్యలక్ష్మి! శుభదినము తడి చినదెయ్యనే!" యని కొందరును, "పూర్వ పుణ్య గతి పురుష నోటలేని నారి!" యని కొందరును, కమల హృదయ విగూఢ్ని చెప్పుకొనసాగిరి. "మానవ జన్మము యిచ్చిన బ్రాయ మగవారు!" యని ప్రజలు వైరాగ్య వచనములు చెప్పుకొనిరి.

కమల యవసానకాలమున నుండి పెండ్లికుమారుడు దీట్లు జెప్పెను:— "నిన్నరాత్రి తలుపు మూయగనే, కమల ఆర్యుని ముద్ద నిలిచి, నన్ను జూచి 'ఆర్యా! నన్ను విధి కలుము గాని యిచ్చుచున్నది' గాని చేయ వ్యక్తిమగ మాతో గొన్ని మాటలు చెప్పవలెను. వివాహ బంధమువలన మన యిద్దరము భార్యాభర్తల మైతిమని లోకము చెందుచున్నను, నిన్నటివరకుండియు నామనస్సు మనోహరుని వోడనే యున్నది. అతడే నా హృదయాధినాథుడు. భూలోక కీర్తి పను తెచ్చియు పోక మనక కైనము మా ప్రేమ నృషియు విన్నాన్ను ప్రేమమందెను. అట్టి పవిత్ర ప్రేమ నాధారముగ ప్రియుని పలికి పరపురుషుని చేపట్ట నొల్లకున్నాను ఇంతకాలము నా విరాధి ప్రాయము నిండింపమని ప్రాణత్యాగము ప్రాయశ్చిత్తముగ జేసికొనుచున్నాను) నా తుదివలుకులు దెలుపు గేళువ మనోహరమున కందజేయ మిమ్ము వేడుచున్నాను" అని యామె యనుచు, కలము కాగితమున నైనను యా లేఖను తొలుదను బ్రాసెను ఇది లిఖించుచపు నా శమలే ముఖబింబమున తాడవించిన దేవీ శోభ మీయని వర్ణింతును? ఆ సుందరవదనమున ప్రస్ఫుటమైన యార్థ్రదివ్యమును భూలోక సంబంధమైనది గాక ఏ దివ్యలోకమునుండియో దిగి వచ్చిన నా ధన్యలోకమును జేర్పగ మె బొంద నాకాంక్షించునట్టిదిగా దోచెను! రెండవరేఖ పూర్తిగాక మునుపె ఆ దెలుప చిన్న పెట్టెనుండి కలము పట్టుకొని ప్రదర దవాళముపలకమున గేలు వాలగ మాతలకువె నాలతోంగి పుడమి మీద కొరిగి పడిపోయెను!

"ఆ సుందరి వ్రాసియుంచిన కమ్మరిదె" అని యా పెండ్లి కుమారుడు జేబునుండి యది తీసియిచ్చెను. అంకోకటి తరిదం ప్రమాకము రెండవది మనోహరునకును కమల వ్రాసెను.

మనోహరుని కమ్మలో నిటులుండెను:— "ప్రియసఖా! ఇది నా కడపటి యుత్తరము. ప్రేమబంధమున మన తీవితము లొక్కటియగునని నేను మొదటినుండియు ఉవ్విళ్లూరుచుండు దానను. కాని, కోరిన వడిన్నను, ఎలినంబ్రుల చిన్నా నాడె నాకు వివాహము చేసిరి. స్వర్గమందిన నారని పెట్టవట్టి మయుంచుకో నెప్పుడెవారికి దరిపిచుల ధర్మమగన యాధించిన పూ, మనోహరుడై నాకు అతిష్టి యుండెదివాడవు! ఏకను, నీ కపదాధులకు తలిదండ్రులకు నేను విరించిన. హృదయమునందేమ నీ కోరిక తెలిపి మన రెండు సూత్రములున్నను, ప్రాత తికమైన చెదరి చెదరిచ తెనన్ను పనిచారిగమాటలు, జనని జనకులు వారును గ్రహింపరేర్తురా? గ్రహించియు, భార్యా భారవరాయుముదు తెలిసిన్ని, కాని నేనయిన ఒకగణింపనే, మన ప్రేమ నాయకు పెండ్లిచేయుదురా? కాన, నా కనుల మనదు మనోహరుని సన్నిధి నా అయిన సమయములో ఇప్పటికి నమస్కరించెదను. నేను పరలోకయాత్రకు బయలుదేరుచున్నాను. నాకాక్షేమము పోరించి, అధ్యాతమును శిరసావహించి, మాయావిలాపములను తొలగి, జనుల కట్టి యూహించుకొనవలదు. ఇంకను నా మృతిని సంకలించుకోని, కలియుగము మన ప్రేమ పవిత్రమని, మన ప్రేమ దివ్యమైనదనియు గుర్తించి, నా కొరకు ప్రార్థింపుము. మన ప్రేమ యీ లోకమున ఫలించకున్నను, పరలోకమున ఫలించుగాక! నీ కమల."

నెల్లూరు

జిల్లాకాంగ్రెస్ మీటింగు

(స్వకీయవిలేఖరి)

జనవరి 14:—నెల్లూరుజిల్లా కాంగ్రెసుసంఘ సామాన్యసభ కస్తూరిదేవి బాలికా పాఠశాలాభవనమున 11-1-30 తేది సాయంకాలము శ్రీయుత వెన్నెలకంటి రాఘవయ్యగారి అధ్యక్షతక్రింద సమావేశమైనది. ఇష్టాగోష్ఠి సభ్యులలో తీవ్రమైన కాంగ్రెసు విషయములను గురించి వాదోపవాదములు జరిగినవి. అందులోని సారాంశములు క్రింద వ్రాయుచున్నాము.

శ్రీయుత పి. సుబ్బరామయ్యగారు దేశీయమహాసభవారు నిర్ణయించినదానిలో ఏదో యొకదానిని మన సంఘమువారు నిర్ణయించుకొని పనిచేసిన బాగుండుననియు చెప్పుచు మద్యపానము విషయమును కూర్చి పనిచేసిన బాగుండునని చెప్పిరి.

శ్రీయుత తూములూరు పద్మనాభయ్యగారు ఫిర్కా-కాంగ్రెసు సంఘ సంపాదనమె సక్రమాగా మనకు రావసము లేదు గావున, దానికై ప్రయత్నము చేయుమని చెప్పిరి.

శ్రీయుత గుంటూరు వెంకటసుబ్బయ్యగారు మద్యపాననిషేధమును కూర్చి పనిచేయవలయు ననియు చెప్పిరి.

శ్రీయుత వేమూరి లక్ష్మయ్యగారు అఖిలభారత దేశీయ మహాసభవారి తీర్మానములనే యనుసరింపవలయు ననియు ఎవరియిష్టము వచ్చినట్లు వారు కార్యక్రమము నిర్ణయించుకొనుట సరికాదనియు అతితీవ్రముగా వుపన్యాసకులకు జవాబొసంగిరి.

శ్రీమాన్ కె. పార్థసారథి అయ్యంగార్ దేశీయమహాసభవారి కార్యక్రమమును అవలంబించుటకు ముందు కొన్ని వారములను నిర్ణయించుకొనవలయు ననియు జిల్లా కాంగ్రెసు సంఘములోని కొన్నిలోపములను చూపించును అవి బాగుపడినగాని ప్రయోజన ముండ దనియు త్వరలో కాంగ్రెసుసభ్యులను చేర్పవలయు ననియు చెప్పిరి

శ్రీయుత రాళ్లపల్లి రామసుబ్బయ్యగారు ఇంటిబాడుగకును, కార్యక్రమమునకును, ధనము సంపాదింపవలయు నని చెప్పిరి.

శ్రీయుత కోరుకంటి వెంకటసుబ్బయ్యగారు, వట్టి చేతులతో సభలు నేడు ప్రయోజనము లేదనియు ధనము లేనిది కార్యక్రమము జరుగవా లనియు పార్థసారథి అయ్యంగార్ చెప్పినది సమంజసమనియు అన్ని కార్యక్రమములకన్న ఖద్దరు అభివృద్ధిచేయవలయు ననియు చెప్పిరి.

శ్రీయుత వెన్నెలకంటి రాఘవయ్యగారు, కాంగ్రెసు సభ్యులు పెద్దపెద్ద చందాలకై ప్రాకులాడి ధనవంతులయొద్దకు పోయి విప్పమిత్తురు వారికొరకు పవిత్రమైన కాంగ్రెసు సంఘమును లోపరచుటకన్న నీచమైన కార్యక్రమము మరియొకటి యుండ దనియు, కావున కాంగ్రెసు సంస్థయొక్క గౌరవమును నిలుపబెట్ట దలచినవానికి ఈమాదిరి ధోరణులను హేయముగా తోచుచుండును. యెవరో కొంతమంది తమ దేశాభిమానమును ప్రకటించుకొనుటకై కొన్నిపందల ధనమును కాంగ్రెసుకు యిచ్చుచుందురనియు కాంగ్రెసునందు జయాపజయాలు అనుటకై పనిచేయ దలచియున్న పవిత్రమైన దేశసేవకుల మాట చెల్లకుండుటయు వీరిని అతిహీనముగా కూడా చూచుచుందురు అనియు చెప్పిరి.

చందాలు ప్రోగుచేయు విషయములో రెండు, మూడు వేలు మన జిల్లాయందు వసూలు అవసరమన్నకము లేదనియు వుండినను దానికై పోదలచినచో తాను వొప్పుకొననని యు చెప్పిరి. జిల్లా కాంగ్రెసు సంఘములో ప్రతిసభ్యునకు తాను సంపాదించుకొను కొంచెములో తనకు సాధ్యమైనంత సిక్కిత భాగమును ప్రతినెల "అయాచితముగా" విధ్యుక్తధర్మమని తలచి క్రమముగా కాంగ్రెసు కార్యాలయమునకు చెల్లించుచుండవలయును. అట్లు నెలలు గడచిన పైకముతో కొంతకాలము పని సాగగలదని ఆ కాంగ్రెసు సంఘములు వహింపవలయును. వహించినవారల యొక్క కష్టములు వచ్చినను సహింపవలయును. ఇట్లు ప్రతివ్యక్తియు క్రమముగా సేవ చేయబడినను కొన్నికా మన కార్యక్రమములు ఎదురుగను సమర్థతతోను జరుగగలదని చెప్పిరి.

తరువాత ఈ క్రింది తీర్మానములను అంగీకరించిరి.

ఈబడువ పేర్కొనినవారిని ఫిబ్రవరి 15 వ తేదిలోగా ఫిర్కా-సంఘముల యేర్పరచుటకు వారిని తీర్మానించి నిర్ణయించినవిధముగా కాంగ్రెసు సభ్యుల చేర్పవలయును.

వెన్నెలకంటి రాఘవయ్య	100	సభ్యులు
బొమ్మ శేషురెడ్డి	50	,,
బెజవాడ గోపాలరెడ్డి	50	,,
యనమండ్ర సంజీవయ్య	50	,,
కె. పార్థసారథి అయ్యంగారు	50	,,
పోలా వెంకటప్పయ్య	25	,,
గుంటూరు వెంకటసుబ్బయ్య	40	,,
వేమూరు లక్ష్మయ్య	10	,,
బత్తెన పెరుమాళ్ల నాయుడు	50	,,
దేశబోట్ల రంగయ్య	50	,,

యేకగ్రీవముగా తీర్మానించిరి.

(2) నెల్లూరు జిల్లా కాంగ్రెస్ కార్యాలయమునకు ఒక గృహము బాడుగకు తీసికొనుట అవసరముగుటచేతను దేశీయ మహాసభ తీర్మానములను జిల్లాఅంతట ప్రచారము చేయుటకైను ద్రవ్యము కావలసియుండుటవలన జిల్లా కార్యదర్శిగారును వారితోయ మరి యిరువురును ఉపసంఘముగా యేర్పడి వెయ్యి రూపాయలు (1000) తక్కువకాని మొత్తమును వసూలు చేయవలసినదిగా తీర్మానించుచున్నారు.

పైతీర్మానము అధికసంఖ్యాకులచే అంగీకరింపబడినది.

(3) జిల్లాకాంగ్రెస్ కమిటీసభ్యులు తాము ప్రతినెలకు ఇవ్వవలసిన చందా వెంటనే నిర్ణయించుకొని ఆ ప్రకారము యివ్వవలసినదిగా తీర్మానించుచున్నాము. ఏకగ్రీవముగా అంగీకరించిరి.

(4) జిల్లాకాంగ్రెసు కార్యాలయమునకు పదిరూపాయలకు మించని ఒకగృహమును బాడుగకు తీసికొనవలయును. పై తీర్మానము అంగీకరించిరి.

(5) నెల్లూరు గుంటూరు జిల్లాల అసెంబ్లీప్రతినిధియైన శ్రీయుత బత్తెన పెరుమాళ్లునాయుడుగారు లి. ఏ. లాహోరు కాంగ్రెసు తీర్మానానుసారముగా తన అసెంబ్లీసభ్యత్వమునకు రాజీనామా నొసంగినందులకు వారిని అభినందించుచున్నాము. ఏకగ్రీవముగ అంగీకరించిరి."

ఈనెల 26 తేది అఖిలభారత కాంగ్రెసుసంఘ ఆదేశానుసారము జరుపదలచిన జాతీయ పతాకోత్సవము జరుపు యేర్పాట్లు చేయుటకు ఈ దిగువ వారిని కోరవలెనని:— వెన్నెలకంటి రాఘవయ్య, రేవూరు సుబ్బరామిరెడ్డి, పొట్లూరు లక్ష్మయ్య, బొమ్మ శేషురెడ్డి, యనమండ్ర సంజీవయ్యగార్లను ఒక ఉపసంఘముగా, తీర్మానించడమైనది.

పైతీర్మానము అంగీకరింపబడినది.

జై శ్రీకుసుమ హరనాథ్‌కు జై

ఆనందమేళోత్సవము

మహాశయులారా!

ఏ ప్రేమానంద సముద్రముయొక్క లేశముచే విశ్వమంతయు సుఖస్వరూపము గలది యగునో, ఏ ప్రేమశక్తివలన సకల జీవులును జీవించుచున్నవో, యా ప్రేమానంద స్వరూపుడగు శ్రీ కుసుమ హరనాథబాబాకు నమస్కారము:—

ఈ ప్రభువు బెంగాలుదేశములోని సోనాముఖి గ్రామమున ఇటీవల అవతరించిన ప్రేమావతారుడనియును మనుజులకు సర్వసుఖములనిచ్చియు, సకలపాపములనుండియు ముక్తుల గావించి శాశ్వతానందపదవిని జేర్చుటకు విచ్చేసిన కలియుగ శ్రీకృష్ణ భిన్నరూపుడనియును ప్రస్తుతకాలమందు శ్రీవారి నామామృతమును గ్రోలి భక్తశిఖామణులు లోకహితార్థమై ఆంధ్రపత్రికయందును, తదితరపత్రికలయందును, ఇటీవల ప్రచురపరచిన వ్యాసములమూలముగా, శ్రీవారి ప్రేమతత్వమును, విన్నది మొదలు వారిని సందర్శించు భాగ్యమెప్పుడొదవునాయని నాహృదయ ముత్కంఠితమై యుండ, పురాకృతపుణ్యవశమున శ్రీ ఠాకూర్ హరనాథ ప్రేమావతారుని ఆనందమేళ ఉత్సవము, గోదావరిజిల్లా ద్వారకాతిరుమలగ్రామములో, పూర్ల గ్రామ మహాశయులచే ది 1-1-1930 తేదీని జరుపబడునని ఆంధ్రపత్రికద్వారా విని, సేవచేయుటకు సకాలమున ఆ సర్వభూతదయామయుని కరుణచే ఆకర్షింపబడితిని. అచట ఉదారమతులగు భక్తులు ఆ పరమేశ్వరుని చాయాపటమును పురవీధులయందు భక్తిరసపూరిత గానసంకీర్తనలతో ఊరేగింపు టుత్సవముచేసిరి. పుణ్యాంగనలు శ్రీ కుసుమహరనాథునకు హారతినిచ్చి అగ్రశ్రేష్ఠ ప్రవేశ మొనరించిరి. యథావిధిగ చిత్రపటముకొరకు అష్టోత్తర దైవపూజ దేవతా స్తోత్ర, నామప్రభావమార్ప వాది పలు భజనలు గావించిరి. ఒక్కమ్మడి మూడహోరాత్రములు ఎడతెగకుండ ప్రేమనామసంకీర్తనామృతమును ప్రవహింపజేసి భక్తుల నందరిని ఆ శాంతానందామృత ప్రవాహమున నోలలాడించిరి. ప్రేమానందమయుడగు శ్రీహరనాథునియొక్కయు, శ్రీవారి భక్తులయొక్కయు సంకల్పముచేత శ్రీహరినామ సప్తాహము, సాధుసంతర్పణయు అఖండముగాను జయప్రదముగాను జరిగెను.

శ్రీహరనాథుని దివ్యనామస్మరణకుండె ఆనంద ప్రేమ మహాశక్తి ప్రేక్షకుల దృష్టి నాకర్షించుచుండెను. సాధ్వీమతల్లులు ఆనందబాష్పపూరితలోచనలై కరుణాసింధుని నామస్మరణ చేయుచున్న మాటిమాటికి పారవశ్యతను చెందుచుండిరి. భక్తి భరితులగు నిట్టి జనముల దర్శనము లభించుట మహాభాగ్యమని ప్రేక్షకులందరను సంతుష్టాంతరంగులై ఆనందమగ్నులైరి.

అచట సజ్జనుల హృదయాంతరంబులు భగవత్స్వరూపమగు ప్రేమ నిండి పొంగి పొరలుచున్నట్లు గానవచ్చెను. ఆ అమృతతుల్యమగు శ్రీ హరనాథుని కథలను వినుటయందు అద్భుతముగా శ్రద్ధయు ప్రేమయు జనింపజేయబడెను. పరమాత్ముడగు నా ఆనంద ప్రేమనాథుడు దూడను విడకు గోవువలె పుత్రవాత్సల్యముతో భక్తుల మధ్యనుండి నటులు అప్పుడు ప్రత్యక్షము గోచరమాయెను.

సోదరులారా! ప్రేమికజనులారా! సత్యుల మైత్రిని, సద్భక్తుల పొందును అవి వందనపూర్వకముగా బండారులనిన్నటికిని ఎంతయో ప్రేమతో ఆ ప్రేమనాథుని దివ్యనామసంకీర్తనము చేసిరి, యీ అమృతవృష్టి నోలలాడుచు "జై శ్రీ కుసుమ హర్ నాథుకు జై" అని నాదించెదు భక్తులాచరించిన దానిని ప్రేమానందరసములు నలుదెసల వ్యాపించి మిన్నుముట్టెను. సమయందును, జగమందును హర్ నాథుని ప్రేమతో గానవర్షము. శ్రీహరనాథుని తత్వప్రచారిణీ సేవాసంఘము వృద్ధిజెందవలయును. శ్రీహరనాథ ఆనంద మేళోత్సవము శుభప్రదముగ జరిగెను. ప్రేమ భక్తోద్యానవిహారిణీ సనాతనధర్మ ధ్వజాధారుడు శ్రీహరనాథ్ మా మనకు ఆంధ్రదేశమున ద్వారకాతిరుమల క్షేత్రమున గావించిన యీ పూజ్యులు శ్రీమతి వడ్లపట్ల బాలాంబ లింగరాజు శర్మగార్ల పూజ్యసచ్చరిత్ర నామములు కలుపుటకు. ఈ పవిత్రకార్యమును సకల సద్భక్తులకు తెలిపి, నారాయణ తత్పరులై అపారకరుణచే నిర్విఘ్నముగా ఆనందమేళోత్సవమును పూర్తిగావించిన పూర్ల వెంకటసుబ్బారావు, పూర్ల వెంకట్రాయుడు, పూర్ల రామచంద్రయ్య, ఘంటికంట్ల మల్లికార్జునరావు, అమారి సత్య

స్వామి, పెండ్యాల శితారామయ్య, భోగరాజు నరసింహంగార్ల మన్నను సోదరసోదరీమణులందరకును చిరస్మరణీయులు. వీరి సత్సంకల్పములను నెరవేర్చి దయామయుడగు శ్రీహరనాథుడు వీరి కన్నివిధముల తోడ్పడునుగాక యని ప్రార్థించుచున్నాను.

శ్లో. పూర్ణానంద రూపాయ, భక్తహృత్పద్మ భాస్కరః।
నమః శ్రీ హరనాథాయ శ్రీ కృష్ణ భిన్నరూపిణే.

ధవళేశ్వరం
14-1-1930

సర్వజన ప్రేమాభిలాషి,
కళ్లేపల్లి కన్నయ్య.

ప్రాంతలేఖలు

కొల్లూరు

ఆరోగ్యవారము

1?-1-30 వ తేదీన శ్రీయుత కందాళ అహోబిళాచార్యులు గారి (సబు రిజిస్ట్రారు) అధిపత్యముక్రింద నొక బహిరంగసభ జరిగినది. శ్రీయుత యూనియన్ బోర్డు ప్రెసిడెంటుగారగు సూర్యదేవర రఘువయ్య చౌదరిగారు ప్రాగుణపడి తెలుగుచేర్పాటులు గావించిరి. అనంతరము పోతూరి బుచ్చిరామయ్య, శ్రీ వెంకట కృష్ణయ్యగార్లు ఆరోగ్యమును గురించి గంభీరముగా నుపన్యసించియుండిరి. ఈవారమంతయు యిదే విధముగా జరిగి, అంత్యదినమున బహుమానములు శ్రీ చౌదరిగారు పంచి పెట్టుదురు.

శ్రీ వెంకటేశ్వర నిలయము

వెంకటేశ్వర నిలయమను నామధేయముతో నిర్మింపబడుచున్న పురమందిరము తయారైనది. వచ్చె నెలలో మి॥ రా॥ రా॥ శ్రీ దేశోద్ధారక కాశీనాధుని నాగేశ్వరరావు పంతులుగారిని ప్రారంభోత్సవమును జరుపుటకు ప్రార్థించుటకు తీర్మానింపబడెను.

(ఒక విలేఖరి)

బాదంపూడి

విచారకరమైన వార్త

గ్రామ పంచాయతీ అధ్యక్షులున్ను పరపతిసంఘ అధ్యక్షులును, తాడేపల్లిగూడెం తాలూకా బోర్డు సభ్యుడును పశ్చిమగోదావరి జిల్లా బోర్డు సభ్యుడును, విద్యాధికుడును కమ్మకుల క్షేమమును యెంచువాడును, గొప్ప భూస్వామియు, శ్రీయుత వెలగలపూడి సత్యనారాయణ ప్రతాపరావు చౌదరిగారీనెల 12వ తేదీ ఆదివారం పగలు అకస్మాత్తుగా చనిపోయిరని వ్రాయుట కెంతయు చింతిల్లుచున్నాము. వీరు తాడేపల్లిగూడెం తాలూకాబోర్డు సభ్యులయినప్పటి నుండియు మిగుల వుత్సాహముతో కష్టపడి పనిచేయుచుండెడివారు. వీరు దొడ్డపురును బోర్డు అధ్యక్షులగు శ్రీ గంటి కలిదిండి రంగరాజుగారి కెంతయు చాసటయై నిలిచి బోర్డునకు కావలసిన అన్ని వ్యవహారములలోను ప్రధానులైయుండెడివారు. వీరి అకాలమరణమునకు మా గ్రామమునకే గాక తాలూకాబోర్డునకును జిల్లాబోర్డునకును మిగుల లోపము కలిగినదని చెప్పక తప్పదు. వీరి ఆత్మకు శాంతికలుగు గాక యని కోరుచు వారి కుటుంబమునకు మా సానుభూతిని తెలుపుచున్నాము.

(ఒకవిలేఖరి.)

కర్నూలుమద్యనిషేధప్రచారము

మా భాగ్యోదయమున కర్నూలు పురమునందు జ్ఞానదేవుడు ప్రకాశించియున్నాడు. నూతనోదయముచే చీకటిపరుగిడునట్లు,కల్లు అంగళ్ళయందే క్రొత్తపాకలు ముంతలుపారవైచి ప్రచారకుని పాదములకు నమస్కరించి యికయెన్నటికిని మద్యము ముట్టమని ఘోర ప్రమాణములు చేయుచు, మహమ్మదీయులు మసీదులకును, హిందువులు దేవాలయములకును ప్రార్థనలకై పరుగిడుచున్నారు. త్రాగుడువిడిచిన సోదరులు కొందరు ప్రచారకుల మెడయందు పూలహారములు వేయుచు అమితానందముతో వారితోకూడ బహువేడుకగ తిరుగుచున్నారు. ప్రచారకుని వాక్కు లమృతతుల్యమై ప్రజాకర్షణీయముగ నున్నవి.

పూర్వమొకప్పుడు యమలోకమునుచూచి వచ్చింది పోవందుడు యమపురియందు వెలుగుచుండగా, పాపాత్ములు, వారిదుర్భవభాగ్యముచే పుణ్యపురుషులై స్వర్గమున కగపిపోయిన విధముగ, సిరిరాకను గాంచినతోడనే ముంతలు పారవైచి యెదురైన పెద్దమనుష్యులకు దండములిడుచు, యిక యెన్నటికి మద్యకాపాలకు రామనుచు అమితానందముతో వర్ణప్రజలను గాంచితిని. ఇంత అకర్షణీయముగ బోధించిన మహానుభావు డెవ్వరోయని చూడవలెనని భక్తితో యాచోటుకు వెళ్ళితిని. ధవళవస్త్రములతోను, వెలయుచుండు ఖద్దరుటోపీనిధరించి, పున్నమ చంద్రునివలె ప్రకాశించుచు దరహాసితవదనుడై అమృతపుటొలుకు వాక్సుధారసముచే, ప్రజలా నానందవార్ధి నోలలాడించుచున్న శ్రీ శ్రీ శ్రీ అబ్బురల్లిసాహెబుగారిని గాంచి అమితానందభరితుడనైతిని. ఇట్టి ప్రచారకుని సంపాదించిన, మద్యనిషేధ సంఘము చేర్మెన్ గారగు మ.రా. శ్రీ. పుల్లాల, ఏ. రామకృష్ణారెడ్డిగారికిని, తత్సంబంధమైన మెంబరులకు నా నెంతయు వందనశతము లర్పించుచున్నాను.

సుందర రామయ్య.

కృష్ణాజిల్లావార్తలు

కృష్ణాజిల్లా మోటారు యజమానుల పైన డిస్ట్రిక్టుబోర్డు వారు తెచ్చిన బందరు మునసబు కోర్టు వ్యాజ్యము 8-1-30 తేదీని వాయిదా అయివున్నది. మరల ఇంజక్షనుకు ఆక్షేపణ చెప్పుటకు 31-1-30 తేదికి వాయిదా వేసినారు. బోర్డు తరఫున 1 వి. వెంకటరమణారావు నాయుడుగారు హైకోర్టు వకీలు మద్రాసు, 2. వి. చక్రధరరావు నాయుడుగారు, గవర్నమెంటు వకీలు, ఏలూరు. 3 కుమ్మల బాపయ్య చౌదరిగారు హైకోర్టు వకీలు, బందరు. వీరు పనిచూచుచున్నారు.

బస్సు యజమానుల తరఫున 1. బుర్రా సత్యనారాయణ పంతులుగారు హైకోర్టు వకీలు, మద్రాసు. 2. అడుసుమల్లి లక్ష్మయ్యచౌదరిగారు హైకోర్టు వకీలు, మైలాపూరు మద్రాసు 3. కొపరాజు వెంకట సుబ్బారావు చౌదరిగారు జిల్లాకోర్టు వకీలు బందరు. వీరు పనిచూచుచున్నారు.

మోటారుబస్సుల యూనియన్

ఈజిల్లాలో ప్రస్తుతము 1. బెజవాడ బందరు రోడ్డు బస్సు యూనియన్ లిమిటెడ్డు, 2. బందరు గుడివాడ యూనియన్, 3. గుడివాడ ఏలూరుబస్సు యూనియన్, 4. బెజవాడ జగ్గయ్యపేటబస్సు యూనియన్, 5. బెజవాడ తిరువూరు రోడ్డు బస్సు యూనియనులు పనిచేయుచున్నవి. ఇందులో 1 వ దానిలో స్థాపబడిన యూనియన్ బాగుగా పనిచేయుచున్నది

పంటలు

(3) మాగాణిపంటలు బాగుగాపండినవి. ధాన్యంధర బస్తా 1 కి రు 5-4-0 లు వున్నది. మెరకపంటలు పాడైపోయినవి. నూజివీడు తిరువూరు తాలూకాలలో త్రాగుటకు కూడా చెఱువులలో నీరులేదు. పొగాకుపంట బాగుగా పండినది పుట్టి 1 కి ధర రు 30-0-0 ముప్పదిరూపాయలు వున్నది. ఈసంవత్సరము ఇంజనీయరు వరాపురోరగారు పొలములకు నీరు బాగుగా సప్లయిచేసినారు. యీయనగారు చాలామంచివారు. ప్రతిఫలాపేక్ష పొందువారుకారు. భూములధరలు కొద్దిగా తగ్గినవి.

మోటారుబస్సుల సమ్మె

(4) మోటారు యజమానులు యీనెల 18 వ తేదీమొదలు సమ్మెకట్టు విషయములో యింకను ఆలోచన చేయుచున్నారు. ముందు ఏమిగానున్నదో తెలియదు. సమ్మెనిజముయినచో చాలాయిబ్బందులు బస్సు యజమానులకు తప్పక రాగలవు.

(5) గవర్నరుగారు ఫిబ్రవరినెల మొదటివారములో కృష్ణాజిల్లాకు వచ్చెదరు. అందువల్ల బెజవాడ బందరురోడ్డు బాగుగా మరమ్మతు చేయుచున్నారు. గవర్నరుగారి రాకవల్ల బస్సు యజమానులకు కొంతకాలమువరకు బస్సులకు మరమ్మతు యుండదు.

జిల్లాబోర్డు వైసుప్రెసిడెంటు

(6) జిల్లాబోర్డులో వైసుప్రెసిడెంటుపని కొరకు కూడని (1) నాయుడ్లు (2) వెలమ దొరలు (3) చౌదరులు తగవులాడుకొనుచున్నారు.

శాసనసభ్యత్వము

(7) శ్రీ కాశేశ్వరరావు పంతులుగారి రాజీనామా స్థానమునకు (1) పర్వతనేని భూమయ్యగారు (2) శీలం జగన్నాథరావు నాయుడుగారు పోటీచేయుదురని తెలియుచున్నది.

(ఒకవిలేఖరి)

ఆంధ్రపత్రిక

అనుబంధము

చెన్నపట్టణము 1930-వ సం॥ జనవరి నెల 18-వ తేది శనివారము

మాఘమౌఢ్యములో వివాహములు

(దాశేపల్లి రామబ్రహ్మశాస్త్రులుగారు, గుంటూరు)

ఢిల్లి, అలహాబాద్, రాజపుటానా, బనారస్, బొంబాయి, కలకత్తా, కాన్పూరు మొదలగు రాష్ట్రములలోనే గాక మద్రాసు రాజధానిలోని గుంటూరు బెజవాడ బందర్ మొదలగు ప్రధానపట్టణములయందుగూడ వివాహములు ఈ ఒక్క సం॥ మార్గశిర మాసమందు అత్యధికముగ నడచినవి. ఇంతటి తీవ్రముగ వివాహములు జరిగియుండుట యెన్నడును కనివిని యుండలేదు. పల్లెలయందును పట్టణములయందును వేలకొలది వివాహములు జరిగినవని పత్రికాద్వారా నిర్ధారణముగ చెప్పవచ్చును. ఈ గతించిన మార్గశిర మాసములో ఇట్లు జరుగుటయే గాక రానున్న శుక్రమాఘమాసములో గూడ వివాహములు జరుపుటకు సిద్ధముగ నున్నారని పదంపులు బయలుదేరుచున్నవి. ఈ మాఘమాసము మౌఢ్యమాసమయి యున్నది. మౌఢ్యము అనగా మాంద్యము. కనిపించకపోవుట యని యర్థము. ఈమౌఢ్యము శుక్రగ్రహమునకే గాక (గురువు) బృహస్పతి గ్రహమునకు అప్పుడప్పుడు సంభవించుచున్నది. దీనికే గురుమౌఢ్యమని చెప్పుదురు. శుక్ర బృహస్పతులయొక్క సంచారములేని కాలమునకు చెప్పబడే మౌఢ్యము. ఇప్పుడు మార్గశిర బ॥ 11 శనివారము మొదలుకొని ఫాల్గున బ॥ శనివారము వరకును జరుగు మధ్యకాలములో శుక్రగ్రహమునకు మౌఢ్యము సంభవించినది. గురు శుక్ర మౌఢ్యకాలము ఎప్పుడు సంభవించినను, ఆయా కాలములలో వివాహాదిశుభకార్యములు చేయు నాచారము హిందువులలో లేదు. అట్లే శాస్త్రములును చేయగూడదనియే చెప్పుచున్నవి. చూడుడు. మహూ॥ పే 151

శ్లో॥ వాపీకూప తటాక యాగగమన క్షౌర ప్రతిష్ఠా వ్రతం
విద్యామందిర కర్ణవేధన మహాదానం వనస్థాపనమ్
తీర్థోద్యాహ జలాభిషేక సకలా శ్రీమ ప్రయాణాదికాన్
దూరేణైవ జిజీవిషు పరిహరేత్ అస్తే గురౌ భార్గవే.

గురుండైనను శుక్రుండైనను అస్తమించినవాడగుచుండగా, జీవితాశగల పురుషుడు, బావులను, చెరువులను, యజ్ఞమును, యానము, క్షౌరకర్మ, దేవతా ప్రతిష్ఠాపనములు, తోటలు వేయించుటయును, పుణ్యతీర్థసేవ వివాహ నూతన మంత్రోపదేశన పట్టాభిషేకములను, వీనిని దోషప్రయుక్తములయిన కాంక్ష్యకర్మలకంటె నిరంతరులైన సమస్తము యిత ఇతర కర్మలను దూరముగానే పరిత్యజించవలసినది

(అనగా శుక్ర గురుమౌఢ్యములయందు ఇందు చెప్పినట్లు వివాహాది శుభకార్యములు చేయగూడదని అర్థము) శాస్త్రము లిట్లుండగా,

దుర్వాదము

ఇట్లు చెప్పుచున్న శాస్త్రములను నమ్మి మౌఢ్యకాలములో చేయగూడదని చెప్పువారును చేయనివారు సహా ఇప్పుడు మాఘమౌఢ్యకాలములో చేయవలయునట్లు తెలియవచ్చుచున్నది. ఈ చేయబూనుకొన్న వారలలో కొందరు ఈ క్రింది విధముగా వాదము చేయుచున్నారు.

"నవగ్రహములలో పురుషగ్రహములని స్త్రీగ్రహములని నపుంసకగ్రహములని మూడువిధములగు భేదములు గలవు. అందు శుక్రుడు స్త్రీగ్రహమనియు (గురువు) బృహస్పతి పురుషగ్రహమనియు సంజ్ఞ గలదు. బృహస్పతి పురుష సంజ్ఞ గలవాడగుటచే ఈతడు అత్యంత బలశాలి యని చెప్పవలసియున్నది ఆ కారణముచే గురుమౌఢ్యకాలము బహుదోషయుక్తమనియు ఇక శుక్రుడన్ననో స్త్రీసంజ్ఞ గలవాడగుటచే కేవల మత్యల్పబలము గలవాడనియు అందుచే ఈతని మౌఢ్యకాలము దోషయుక్తమయినను ఆ దోషము అత్యల్పముగా నుండునని భావించవలసియున్నది" అని అభిప్రాయమును సూచించుచు ఈ శుక్రమౌఢ్య కాలమందు వివాహములు చేయవచ్చునని దుర్వాదము చేయుచున్నారు.

"పరుగెత్తలేకపోతే నాచుట్టుబలాదూ"రన్నట్లు ఓపికతో పట్టుబట్టి చైత్ర వైశాఖ మాసములలో వివాహము చేయుటకు భయపడి ఇట్లు చెప్పుచున్న స్వార్థప్రసంగవాదము గాని సార్థకప్రసంగవాదము గాదని తోచి, ఇయ్యది ఇంతటితో విరమించి ముందునకుబోయి.

మఱియొక దుర్వాదము

మఱికొంత యోచింతము. పాఠకమహాశయులారా! మీరొక దుర్వాదము వినుచున్నగ వినుడు.

పై చెప్పినచోట్ల మౌఢ్యమందు వివాహములు గూడని వయినను యీశుక్రుడు స్వోచ్చమిత్రక్షేత్రములను బొందినవాడై యుండగా మౌఢదోషము ఆపాదింపబడియు అట్లు చేయుట దోషదాయకము గాదనియు మఱియొకదుర్వాదము ప్రారంభమయినది. అయ్యలారా! ఇందుకు సమాధానము వినుడు—

పూర్వపక్షము

ము హూ ॥ పే. 102.

శ్లో॥ వృద్ధోమూఢ భవేదస్య స్వోచ్చ మిత్రాంశగోయది
స్వరాశిమాత్రిక స్త్రైణ మౌఢ్యదోషో నవిద్యతే॥

"గురుశుక్రులలో నొకడస్తమించియుండగా మఱియొకండు, తనయొక్క ఉచ్చ మిత్ర రాంశములను బొందినవాడైనను స్వక్షేత్రమును బొందినవాడైనను మౌఢదోషము లేదు" అని చెప్పియున్నదే గాని అస్తంగతుండయిన గ్రహము మిత్రక్షేత్రయుతుండయినచో వివాహములు జరుపవచ్చునని ఎక్కడను చెప్పియుండలేదు. ఆకారణముచె శుక్రుడు మకరము మిత్రక్షేత్రమయి యున్నటనే అస్తంగతుండయిన కారణముచే దోషరాహిత్యమయినదని చెప్పు దుర్వాదము పూర్వపక్షమయినదని తెలియదగియున్నది.

ఇక (గురువు) యౌబృహస్పతి ఉచ్చ స్వక్షేత్ర మిత్రాంశలను బొందినవాడయినచో పన్నెంటరముగా అంగీకరించినను అంగీకరింపవచ్చునుగాని అట్లుగాక ఇప్పుడే బృహస్పతి తన వైపక్షక క్షేత్రమయిన శుక్రునియొక్క రాశియగు వృషభమందున్నవాడగుటచే మౌఢ్యమునకు దోషరాహిత్యము లేకపోగా, మౌఢ్యమునకు అతిదోషము సంభవించినదని చెప్పవలసివచ్చినది. ఆకారణముచే ఈశుక్రమౌఢ్య కాలమందు వివాహములు చేయుట కేవల మప్రశస్తమని శాస్త్రవేత్తలు గుర్తించినవారు.

అయితే అస్తంగతత్వము రవ్యాది అన్నిగ్రహములకును గలుగగదా? అట్టిసమయములో గురుశుక్రులకు సంభవించినప్పుడు మాత్రమే వివాహాది శుభకార్యములు చేయగూడదని చెప్పుటకు గారణమేమని వాదకులు మమ్ము ప్రశ్నించెదరు. సమాధానము చెప్పెద వినుడు—

"శుక్ర బృహస్పతులలో నొకడయిన శుక్రుడు, వివాహకారకుడయి, రెండవ వాడయిన బృహస్పతి, కర్మకారకుడయి యున్నాడు. ఆ కారణముచే వివాహాది శుభకార్యములు, గురుశుక్ర మౌఢ్యకాలములలో చేయగూడదని శాస్త్రకారులు స్పష్టముగ చెప్పియుండిరి.

అందుచే ఈమౌఢ్యకాలము సర్వత్ర నింద్యములని చెప్పక తప్పదు.

ధర్మనిరూపణము

అయితే దేశపై పరీక్ష్య రాజవిద్వరాది ఆపత్కాలముల యందు చేయవచ్చునని ధర్మ నిరూపణశాస్త్రములయందు చెప్పియున్నటుల కొందరు వాదించుచున్నారు. ఆ వాదము అంత ప్రశస్తమయినదిగా గాన్పించదు. అయినను అదియును చూడుడు.

నిర్ణయసింధుతృతీయ పరిచ్ఛేదే ప్రకీర్ణ నిర్ణయజ్యోతిస్సాగరే
"దుర్భిక్షే రాష్ట్రభంగేచ పిత్రోర్వా ప్రాణసంశయే
ప్రౌఢాయా మపికన్యాయాం నానుకూల్యం ప్రతీక్ష్యతే॥

అనగా దుర్భిక్షకాల మాసన్నమయినపుడును, రాష్ట్రభంగకాలము తటస్థించినపుడును, తండ్రికి ప్రాణప్రయాణకాలము ప్రాప్తించినపుడును, యుక్తవయస్సుగల కన్యయయినచో అనుకూలకాలమందు చేయవచ్చునని చెప్పబడియున్నది. కాని బాల్య అతిబాల్య వివాహములు చేయవచ్చునని ఎక్కడను చెప్పబడియుండలేదు." అందుచే శాస్త్రములు విధించని ఆపత్కాలములలో తొందరపడి చేయుట తగదని

కారాగృహము

పదేపదే చెప్పుచున్నాను. ఒక నీతివాక్యము వినుడు, ఓ నా మిత్రులారా! మీరు రాజదండనకు భయపడి వేదధర్మమును నిర్మూలనము చేయుట ధర్మముగాదు. మన ధర్మములను మన మనుష్ఠించి మన బిడ్డలకు వివాహము చేసినచో తండ్రులను, పురోహితులను శాల్గొనినవారిని శ్రీకృష్ణజన్మస్థానమునకు పంపెదరనికదా మీకు భయము "నలుగురితో చావు పెండ్లితో సమాన"మన్నట్లు ఒక్కతూరి ఏకకాలమందు వేవేలుగా ఇంతమంది కారాగృహవాస మనుభవించినపుడు భయము లేకపోగా యీ చెప్పబడు కారాగృహవాసము స్వర్గతుల్యమని చెప్పుటకు సందేహ మేమున్నది? ఇట్టి స్వర్గతుల్య కారాగారవాసమువలన మీ యశస్సులకు భంగము రాదు. మీ తపస్సుకు భంగము రాదు. అట్లు యశస్తపస్సులకు భంగము గలుగకపోగా

కీర్తి

ధర్మరక్షకులరయి కారాగారవాసము ననుభవించినందులకు మీ కులస్థులలో, మీ బంధువులలో, మీ మిత్రులలో శాశ్వతమైనకీర్తి ననుభవింతురని నిస్సందేహముగ చెప్పవచ్చును. "కళత్ర పుత్ర, మిత్ర బాంధవ దాసదాసీజనంబుతో ధర్మరాజు అరణ్యవాసముచేసి మరలివచ్చి రాజ్యమును బొందినటుల ధర్మరక్షణకొరకయి కారాగృహవాసము ననుభవించి మరలి వచ్చి గృహము చేరి శాశ్వతసుఖకీర్తుల ననుభవించుటలో ఉత్తగారింటకి వెళ్ళి మనుగుడుపులు ఆరగించి వచ్చినట్లు మన మౌఢ్యమును విలువకొనుటకు రాజుచే విధింపబడినశిక్షను సంతోషముగ ననుభవించి, మరలి సుఖముగ రావచ్చును. ఇందుకై వెలబడి మౌఢ్యకాలములో వివాహములు చేయుట బాగుగాదు. అట్లు చేయవద్దు. చైత్రమందు మీనమాసాత్పరమందే వివాహములు చేసి కీర్తికాములయి వేదశాస్త్రమతములను రక్షించి యశస్సులగుదురుగాక యని మిమ్ములను పదేపదే ప్రార్థించుచున్నవాడ. అట్లుగాక భయముతో అట్లో ఇట్లో, ఎట్లో గట్లు మౌఢ్యమని విచారించక మూడివేసినను వేయవచ్చునుగాని అట్లు వేసినందుమాత్రమున ప్రయోజనమేమి? ముందు ఆడుబిడ్డలు పుట్టక తప్పదుగదా. అట్లు పుట్టుట తప్పనప్పుడు ఇట్టి ఉపద్రవమయిన ఈ భయమువలన లాభమేమి? తాత్కాలికముగ తప్పించుకొంటిమని యనుకొంటిరేగాని అయ్యది చిరకాలమునకు కాదుగదా? తామును తమవంశమువారును శాశ్వత నరకబాధనుండి తప్పించుకొని సుఖపడవలెనన్న నేమి చేయవలె అని యోచించినపుడు రాజును ప్రార్థింపగాని దైవమును ప్రార్థించిగాని లేక చట్టమును నిరోధించకగాని తప్పదుగదా, తప్పనప్పుడు ఇన్ని వితర్కములెందుకు? ఎట్టికేలకు మీ సంశయములకు శాశ్వతోపకారము గావింపగొంచిన ప్రతివారును రాజదండనకు సిద్ధముగ నుండవలసినదే అట్లనుభవించుటకు సిద్ధముయినవాడే మీ మనోరథమును గాపాడుకొనుటయే గాక మీ యంశములకు శాశ్వతోపకారము చేసినవారలగుదురు. అట్లు గానిచో వేద మత కుల ధర్మములు నేటితో సరియని చెప్పక తప్పదు. అయ్యలారా! ఇంకొకటి

అంతర్ముఖావస్థ

చెప్పుమరచితి. మీరు వినుకు లెందుకేమోయని భయపడుచుంటిని. అయినను అంతర్ముఖావస్థయందు భగవదనుగ్రహముచే నాకు స్ఫురించిన ఒక్క విషయమును మాత్రము చెప్పి ఈ వ్యాసమును ముగింప దలచినాడను. అనుగ్రహించి చదివినదియద్దానిని మరువక జ్ఞాపక ముంచుకొనుటకయి వినయముగ మిమ్ము ప్రార్థించుచున్నాను.

నాయనలారా! చట్టమునకయి తొందరపడినను మాఘమునకయి గడబిడ పడవద్దు. "ధర్మవ్యతిరేకమయిన ఈచట్టము దైవానుగ్రహముచే గాని, రాజును ప్రజలు ప్రార్థించుటచే గాని, ఏప్రియల్ నెలనుండి అమలులోకి రాకుండనే పోవచ్చును. అట్లు గాదేని (14) పదునాల్గు మాసముల నాటికి గాని అంతకు లోపలి కాలములోనే గాని ఈ చట్టము విలుప్తపరచబడుటయో, లేక రద్దుకాబడుటయో లేక చట్టమునకు కొన్ని మార్పులు కలుగుటయో సంభవించునని నా మనోంతర్ముఖావస్థయందు దైవానుగ్రహముచే స్ఫురించుచున్నది." అంతియగాని ఇప్పుడిప్పుడే మన ధర్మము చెడిపోవాలనిచెప్పవచ్చును.

కలి

కలిపురుషుడు కొంతకాలము మనల ననుగ్రహించి మన ధర్మములను గాపాడును. మీరును వేదశాస్త్ర మతకులరక్షణైకదీక్షాబద్ధకంకణులయి దైవప్రార్థనలు చేయుడు. అచిరకాలములో ఆ దైవము మనకు తోడ్పడగలడు. ధర్మములు చెడిపోవుచున్నవని క్రోధముతో నొకరిని దూలనాడవలదు. అందుచే ప్రయోజనము శూన్యము. ఇదంతయు కలిచేష్టిత

మును ముఖ్యముగా గమనింపవలసి యున్నది. ఋతుధర్మములెట్లు విరోధించుటకు సాధ్యపడదో అట్లే కాలప్రవాహమును అడ్డగించుట కెవరికిని సాధ్యపడదు. అట్టియుపపత్తియే మములమన ధర్మములను ఉజ్జీవింపచేయగలదు. కలియందు అధర్మములు మెండుగా నడువవలసియున్నది. అధర్మములు నడువుట తప్పదు. అయినను ఇప్పుడిప్పుడే ధర్మములు పూర్తిగా నశించవు. "కలౌ షంసహస్రాబ్దే జాయతే వర్ణసంకరః" అని చెప్పియున్నను కాలము అతిక్రమించను అతిక్రమించను ధర్మనిర్మూలనమును గాని ఇప్పుడిప్పుడే సంకరము అంతతీవ్రముగ జరుగదు. ఆసంకరము మహాకలిలోగాని పూర్తిగా అన్వయించవలదు. అందుచే మీరు తొందరపడి సాధ్యముతో కూడిన

ఆశీమాంతం

ఈ అపవిత్రకాలమందు వైవాహికములు చేయక ఇప్పుడు వచ్చియున్న ఆపత్కాలమందు దైవమే శరణ్యమని నమ్మి భగవత్ప్రార్థనలు గావించి ఈ తీర్పు లనుదురుగాక యని ప్రార్థించుచు వ్యాసమును ఇంతటితో ముగించుచున్నాను. దైవము అధర్మమును దునుమాడి ధర్మమును రక్షించుగాక. సర్వేజనాః సుఖినో భవంతు.

ఓం శాంతి శ్శాంతి శ్శాంతిః

నెల్లూరు

కూలీల అసంతృప్తి

జనవరి 16:— నెల్లూరుతాలూకా మైపాడు, కొత్తపాళెం, పొట్లపూడి, ఇరుకానపల్లె గ్రామములలోను పరిసరగ్రామములలోను భూములకును ఆదిఆంధ్ర నేడుగాండ్రకును కూలీలపోరంబోకు మొదలగువానియందు యసంతృప్తి కలిగి యున్నదట. షుమారు మూడుమాసముల నుండి మైపాడునందు జరుగుచుండిన గొడవ కాపురుల సమ్మె విజయవంతముగ ముగుచున్నది. ముఖ్యమూ భూస్వాములుతప్ప మిగిలినవారు అందరు నేడుగాండ్రు అడిగిన కూలీని యిచ్చుటకు ఒప్పుకొనిరట.

పొన్నపూడియందు ఆదిఆంధ్రులకు కొలది మంది ధనవంతులు అయిన రైతులు ఎండినవంటచెరకును పొలంలో తెచ్చుకొననీయకుండను, తమపొలముల గుండా వారియొక్క బండ్లను రానీయకుండను పోరంబోకు భూములో ఆదిఆంధ్రుల పశువులను మేయనీయకుండను నిర్బంధించుచుండిరట.

కొత్తకోడూరు మాలలు గడ్డికోసినందులకై వారిపై కొన్ని కేసులు పెట్టినట్లు తెలియవచ్చుచున్నది.

నెల్లూరు వెన్నెలకంటి రాఘవయ్యగారు కొన్ని గ్రామములకు 18 తేదిని పోయినట్లును ఆగ్రామములలో కొన్ని బహిరంగసభలు జరిపినట్లును కష్టపడు ఆదిఆంధ్రులకు అన్నవస్త్రములు ఇచ్చియు, ధనముసహాయముచేసియు వారికి సానుభూతి చూపవలయునని ఉపన్యసించిరట

కీర్తిశేషులగు సి. హెచ్. మాలను

అఖిల ఇండియా పోస్టల్ సంఘముయొక్క నెల్లూరు బ్రాంచివారు ఆర్. యస్. సుదర్శనరామయ్యంగార్ బి ఏ (పోస్టల్ సూపరింటెండెంటు) గారి అధ్యక్షతక్రింద జనవరినెల 14 తేది సాయంకాలము అసాధారణసమావేశము జరిపి ఆసభలో నెల్లూరు పోస్టుమాస్టరు జనరల్ గా రగు సి. హెచ్. మాలను గారి అకాలమరణమునకు చింతిల్లుచు వారి కుటుంబమునకు సానుభూతి తెలుపవలయునని ఏకగ్రీవముగా తీర్మానించిరి.

భవాని ఫిలిమ్సు కంపెనీ, నెల్లూరు

మేనేజింగు డైరెక్టరుగారగు శ్రీ పి యస్. ఆర్. ఆంజనేయులుగారును, డైరెక్టర్లు శ్రీనరసింపల్లి వెంకట లక్ష్మీనరసింహారావుగారును, సుబ్బారావుగారును భవాని ఫిలిమ్సు కంపెనీలో తమవంతువాటాలు రాజీనామా యొసగినట్లు వార్తలు వినవచ్చుచున్నవి.

(స్వకీయవిలేఖరి)

సుభాసుబోసుగారి ఆహ్వానము

శిక్షింపబడుదురేమో యని నిరాకరించుట

నెల్లూరుజిల్లా కాంగ్రెసుసంఘమువారు శ్రీ సుభాస్ చంద్రబోసు(కలకత్తా) గారిని, సింహపురమునకు ఆహ్వానింపగా బోసుగారు క్రిందివిధముగ తంతినంపిరి. తనకేసు 23 తేదిని జడ్జిమెంటు కొరకు వాయిదా వేయబడియున్నదనియు, బహుశా శిక్షపడునని యనియు, పై సందర్భములను బట్టి రాజాల నందుకు చింతిల్లుచున్నాను.

(స్వకీయవిలేఖరి)

వైమానికమంత్రి కార్యాలయమున ఉద్యోగ సంబంధములను ఒప్పుకొనినపిదప మోటారులో ఒకస్త్రీ ఇంగ్లీషుస్త్రీ సాయముతో రెండుసంవత్సరముల నెగ్గుకపోయెను. ముఖ్యమగు కాగితములు లేదనుచున్నారు.

శ్రీ ఏ. రామస్వామి మొదలియారుగారికి సన్మానము

కార్పొరేషను ఉద్యోగులు విందుచేయుట

రెండవ మారు చెన్నపురి కార్పొరేషనుకు అధ్యక్షులుగ నెన్నుకొనబడిన శ్రీ ఏ రామస్వామిమొదలియారుగారిని సత్కరించుటకై కార్పొరేషను ఉద్యోగుల సంఘమువారు నిన్నటి సాయంత్రము రిప్పన్ భవనమందు విందొసంగిరి. ప్రభుత్వోద్యోగులను, కార్పొరేషను సభ్యులను, పురప్రముఖులనేకులను విందునకు పిలిచిరి. వచ్చిన వారిలో సర్. యమ్. క్రిష్ణన్ నాయరు, సర్. మహమ్మద్ ఉస్మాన్, యస్. రంగస్వామి అయ్యంగారు, వి. సి. వెల్లింగిరి చెట్టి, యమ్. యి. శీన్, దీవాన్ బహదూరు నారాయణస్వామిశెట్టి, బషీర్ అహమ్మద్, గద్దె రంగయ్యనాయుడు, గోవిందదాసు చతుర్భుజదాసు, పి. టి. కుమారస్వామిచెట్టి, టి. చి. కన్నెంనసామీ, పింజల సుబ్రహ్మణ్యంశెట్టి, ఎస్. ఎస్. రామస్వామి అయ్యంగారు, కె. శ్రీరాములు నాయుడు, రావుబహద్దూర్ వి. షణ్ముగం మొదలియారు, మంగళ సుబ్రహ్మణ్యంశెట్టి, హాఫ్‌మన్, గోవిందపిళ్లై, ఆర్. దాస్‌గార్లు కలరు.

సభాభవనమంతయు విద్యుద్దీపములచే అందముగ నలంకరింపబడెను.

బొనటలోవారి ఉపహారములతో విందుముగియగనే కార్పొరేషను కమిషనరు కావరాన్‌స్మిత్ గారు మాట్లాడుచు శ్రీ రామస్వామిమొదలియారుగారు రెండవమారు కార్పొరేషనుకు అధ్యక్షులుగ నెన్నుకొనబడినందులకు మిక్కిలిగ వారి నభినందించుచు, వారి ప్రజాసేవాభిలాషను, శక్తిసామర్థ్యములను కీర్తించి, ఇంతవరకును అధ్యక్షులును, తాముకార్యాలయోద్యోగులును ఎట్టి అన్యోన్యవైరుధ్యము లేక సమరసముగా వ్యవహారముల నిర్వహించవలెనని పల్కిరి.

కార్పొరేషను ఉద్యోగులతరపున ఛీఫ్ఇంజనీరు హెస్సుమన్ గారు మాట్లాడుచు, రామస్వామిమొదలియారుగారు తమ్మును కార్యాలయోద్యోగులపట్ల సానుభూతి వహించియుండిరి, వారి హక్కుల నెల్లప్పుడు సంరక్షించుచుండిరనియు, వారు అధ్యక్షులుగ నుండువంతకాలమంతయు నిటులే సహృదయముతో ప్రజాసేవయే ప్రధానలక్ష్యముగ నిడుకొని పనిచేయుదురని యనియు పల్కిరి.

గానము

పిదప చంద్ర అనువారిచే వీణాగానము జరుపబడెను. ఆంధ్రమహాసభయందలి సభ్యులగు శ్రీ కె. వి. రమణమూర్తిగారు పిమ్మట హిందూస్థానీ దాక్షిణాత్య గానముచే సభాసదుల నలరింపజేసిరి. పిరిగానము భరతనాట్యములను వినుటకు దూర ప్రదేశములనుండి వచ్చిరి. అందుచే భరతనాట్యము సందర్శకులకు ఆనందము కలిగించెను. దాదాపు అర్ధగంటకాలము వీరి నృత్య మధురమగు గానమును విని యానందించిరి. బాగసంచా కేడుకలుగూడ గావింపబడెను.

అధ్యక్షులు

శ్రీ ఏ. రామస్వామి మొదలియారుగారు తమకు జరిగిన సత్కారమునకై తమ కృతజ్ఞతను వెల్లడించుచు, కార్పొరేషను కార్యనిర్వాహకోద్యోగులతో చెట్టి వైమనస్యములేక సమరసభావముతో అన్యోన్యము మెలంగిరనుటకై ప్రతీకం వీరు కార్పొరేషను ఉద్యోగులు అధ్యక్షులనుగూర్చి గావింపదగిన సాక్ష్యము వేరొకటి యుండబోదనియు, తామింతవరకును అధ్యక్షులుగ దేశసేవ నిర్వహింపజాలియుండినచో నదియంతయు కమిషనరు, ఇతర ఉద్యోగులు, తమ సోదరసభ్యుల సహకారమువలననే సాధ్యమాయెననియు, ప్రస్తుతమున్న పరిస్థితులలో సభయందు కార్పొరేషను ఉద్యోగుల హక్కులను సంరక్షింపవలసినభారము అధ్యక్షునిపైననే గలదనియు, అధ్యక్షులు సానుభూతిచే సభ్యుల సహకారమును బడయువరకేగాని అధికారము చెలాయించుట అంతగ వాంఛనీయముగాదని పల్కిరి.

పిదప సభ ముగింపబడెను.

నోటీసు

రాజమండ్రి డి|| ము|| కోర్టులో

S C 903 of 1929

Between —

వాదు:— 1 వుప్పల సత్యనారాయణ, 2 వుప్పల రామరాజు

And

ప్రతివాదులు:— 1 కోనా వీరబ్రహ్మం, 2 కోనా రామారావు, 3 కోనా సత్యంఅనే సత్యనారాయణ.

ఈ నెంబరుదావా ఈ నెల 21 వ తేదికి విచారణ నిమిత్తం వాయిదా వేయబడియున్నది. సదరు తేదిని పై ప్రతివాదులు స్వయముగా గాని ప్లీడరుగారి ద్వారాగాని కోర్టువారిముందు 11 ఘంటలకు హాజరుకానిచో వారి పరోక్షమందు విచారణ చేయబడును అని ఇందుమూలముగా తెలియజేయడ మయినది.

రాజమండ్రి 9-1-30. } దస్తు- రాజన్నదీక్షితులు, వాదుల ప్లీడరు

విదేశవార్తలు

నౌకాదళ ప్రతినిధులరాక

[వైర్లెస్]

లండన్, జనవరి 17.—అమెరికా మంత్రి స్టింసన్ గారు నౌకాదళమంత్రి ఆడంసు మెక్సికోలోనున్న అమెరికను రాయబారి మారో గారు, రీడ్ సెనెటరులును అమెరికానుండి ప్లిమత్తు చేరియుండియుండిరి. అమెరికా రాయబారి డాస్ గారు వీరి నందరిని ఆహ్వానించిరి. ఇతడుకూడ అమెరికను నౌకాదళ ప్రతినిధియై లండను సభ విశ్వజయముగ జరుగునటుల చేయుటకై వచ్చినారమని స్టింసన్ గారు రైలు ఎక్కుటకుముందు పలికిరి. వార్తాపత్రికాసంఘము వారందరిని ఆహ్వానించి సభను ప్రారంభించు వేళ గల్గియున్న యిబ్బందులు ప్రతివిధులందరును సంతసించిరి. అమెరికను ప్రతినిధుల వెంట విలేఖరులు 100 కార్యదర్శులు, టైపిస్టులు తోడున్నారు. ప్రత్యేకపత్రికా విలేఖరులతో ప్రపంచములో వివిధ భాగములనుండి సభకు 1000 మంది వచ్చుచున్నారట.

ఇంగ్లీ రాయబారులు నేడో రేపో వచ్చెదరు. ఫ్రెంచి ప్రతినిధులు ఆదివారము వచ్చెదరు. అందరును సోమవారము నాటికి చేరుకొనెదరు. ప్రధాన ప్రతినిధులు 10 డవునింగు వీధిలో చేరి కార్యక్రమమును ఆలోచించెదరు. పార్యవసానమును రాజుగారి యుపన్యాసము 13 దేశములకు బ్రాడ్ కాస్టు చేసెదరు. ఫ్రాంసు, జర్మనీ, ఇటలీ, నార్వే, డెన్మార్కు, స్వీడను, హంగరీ, ఆస్ట్రియా, జెకోస్లావేకియా దేశములకు బ్రాడ్ కాస్టు చేసెదరు. వీరి ఫోనుద్వారాకూడా వినిపించెదరు. బెల్జియం హాలండువారు దావెంట్రీనుండి వినెదరు. అచటనుండి ఆస్ట్రేలియా న్యూజిలెండు జపాను పిన్లండు దేశములకు పంపెదరు. కవానానుండి కొలంబియా యందు మరల ప్రసరింపజేసెదరు. రాజుగారి యుపన్యాసమైనపిదప, రాంసే మక్డొనాల్డుగారు యుపన్యసించెదరు. అపిదప ప్రధాన ప్రతినిధులు తమదేశముల పేర్ల ప్రకారము మాట్లాడెదరు. అనగా ఏ అనుక్షరముతో మొదలగు దేశము ముందు ఆపైనవచ్చు అక్షర ములుగల దేశములవారును క్రమముగ మాట్లాడెదరు. రాంసే మక్డొనాల్డుగారి యుపన్యాసాంతమున స్టింసన్ గారు అమెరికా తరఫున మాట్లాడెదరు. బ్రిటిషు ప్రభుత్వమువారు యుద్ధనౌకా నిర్మాణ నూతనములు అందరును ఆమోదించెదరని ఆశించుచున్నారు. ఇది అంగీకృతమైనచో 50000000 పౌనులు మిగులునని బ్రిటీషువారు తలచుచున్నారు. బ్రిటిషు ప్రభుత్వము వారి మార్పులను ఒక్కొక్కదానిని ప్రవేశపెట్టవలయునని తలచెదరు. ఒకని టైమ్సుపత్రిక వ్రాయుచున్నది. ఇదివరలో అనర్గళముగ పోటీ జరుగుటచే నౌకానిర్మాణము పెరిగిపోయెను. ఇప్పుడు నౌకాదళములచే అందరును తగ్గింపవలెను. అయ్యది అందరకును ఆమోదమే. లండను స్టేషనులో హెండర్సన్ గారు అమెరికను ప్రతినిధులను ఆహ్వానించిరి. డవునింగువీధిలో రాంసే మక్డొనాల్డుగారు వీరందరిని సత్కరించిరి. మూడుగంటలు వీరు స్టింసన్ గారితో మాట్లాడిరి. ఇటలీప్రతినిధి గ్రాండీ గారితో విస్తారియాస్టేషను చేరిరి. హెండర్సన్ గారు ఆహ్వానించిరి.

వైమానిక ప్రచారము

(వైర్లెస్)

లండన్, జనవరి 17.—ఈ సంవత్సరము ప్రజలు వైమానికప్రయాణములను చేయుటకు ఎక్కువమందిరిస్తున కేసురట.

మనోమోహన్ సింగుగారు

(రూటరు)

లండన్, జనవరి 17.—ప్యారిసుకు నేడు మనోమోహన్ సింగుగారు బయలుదేరిరి. తన విమానము మరమ్మతు చేయుటకు తోడ్పడ పోవుచున్నారు. ఆదివారమునాడు ఇండియాకు మరల ప్రయాణము ప్రారంభించునట.

బెర్లిను క్రీస్టేటుతో ఒడంబడిక కుదురుచో, డెల్హాస్టు వల్లిసుకుకూడ వైమానికమార్గము ఏర్పాటుచేతురట.

నార్వే స్వీడనుకుకూడ వైమానికప్రచారము ప్రారంభించుటనుగూర్చి రాయబారములు జరుగుచున్నవి. వైమానిక ఉత్తరవ్యాపారమునుకూడ పెంపొందింపచేతురట.

భారతదేశసమస్యమీద మరల బ్రిటిషు ఎన్నికలు

సోషలిస్టుప్రభుత్వము అధికసంఖ్యాకులతో ఏర్పడకుండ జేయు ప్రయత్నములు

లాయిడ్ జార్జి చర్చిలు గారి విజృంభణము

(రూటరు)

లండన్, జనవరి 17.—గ్లాస్గో సోషలిస్టువారపత్రిక ఇట్లు వ్రాయుచున్నది.—సోషలిస్టుప్రభుత్వము అధికసంఖ్యాకులతో మరల ఏర్పడకుండ రహస్యముగ క్రొత్తగ రాజకీయపక్షమువారు ఒకసంఘముగా ఏర్పడుచున్నారు. ఇట్లు ఇదివరలో బాల్డువిను సందర్భములో కొంతవరకు గీనిని ప్రయత్నించిరి. బ్రిటిషుప్రజలను భయపెట్టుటకు భారతదేశసమస్యను పురస్కరించుకొని లాయిడ్జార్జి, చర్చిలు గార్లు ఎన్నికలకు బురికొల్పుచున్నారు. ఇందులకు నిశ్చయించిరి. ఇండియాసమస్యమీద త్వరలోనే బ్రిటిషు ఎన్నికలు జరగవచ్చును. ఈపర్యాయము బాల్డ్వినుగారిని త్రోసిరాజనేసి లాయిడ్జార్జి, చర్చిలు గార్లు జాతీయనాయకులుగ పనిచేసెదరు.

రౌండుటేబిల్ సమావేశము యొక్క ఆశయము

బొంబాయిలో రాజప్రతినిధి యుపన్యాసము

అఖిలభారత ముస్లిమ్ సమితివారు సైమన్ సంఘమునకు చేసిన సాయమునకు అభినందనము

బొంబాయి, జనవరి 17 — అఖిలభారత ముస్లిమ్ ఫెడరేషనువారు బొంబాయినగరమునందు రాజప్రతినిధి కొసంగిన యుపన్యాస పత్రమునకు ప్రత్యుత్తరముగా వారు ఈ క్రింది యుపన్యాసము గావించిరి.

బాంబు దురంతము

నాకును నాద్వారా ఇర్విన్ ప్రభ్వికిని ఈ దినము మీరు మహమ్మదీయుల పక్షమున నొసంగిన యుపన్యాసపత్రము బొంబాయి నగరమును దర్శించి పొందిన యానందమును ఈ పట్టణ రాజమునందలి పౌరుల యభిప్రాయమును వ్యక్తము చేయ గలిగినవారిచే నాచే మన్నింపబడుటయందు నాకుగలిగిన సంతోషమును యినుమడింపజేసినది మీరు చెప్పినవిషయము లన్నిటికిని నేను మీకు కృతజ్ఞతను తెలియబరచుచున్నాను. ఇటీవల ఢిల్లీ సమీపమున నా బండిమీద వేయబడిన బాంబుదురంతమును మీరు ఖండించినందులకు గూడ నా కృతజ్ఞతను తెలియ బరచుచున్నాను. ఇట్టి దురంతములు ప్రభుత్వమువా రనుసరింప సంకల్పించిన పద్ధతిని రేఖామాత్రమైనను తొలంపజాలవని చెప్పుట యవసరము లేదు ఇట్టి వెర్రి కార్యములను దేశప్రజలందరు ను తీవ్రముగా గర్హించుచున్నారని మాకువారిమూలముగ తెలుసుచున్న సభలు, సమావేశములు ప్రదర్శించుచున్నవి.

రౌండుటేబిల్ సమావేశము

నా విధ్యుక్తము ననుసరించి అక్టోబరు 31 తారీఖున నేను గావించిన ప్రకటనమును శ్లాఘించుచు మీరు చెప్పినమాటలను గనుటకెంతయు నాకు సంతసము కలిగినది రాజ్యాంగ మార్పులనుగూర్చి అన్నిపక్షముల వారికిని, వివిధసంఘముల వారికిని ఎంతవరకు ఐక్యమత్యము కుదురునో కనుగొనుటకు పద్ధతుల నరయుటరేం, మీకు తెలిసినట్లు, లండనులో జరుగు రౌండుటేబిల్ సమావేశముయొక్క యుద్దేశము ఈసభలో నందరకు నంగీకారమైన మార్గముల పార్లమెంటు సభవారికి నివేదించుట బ్రిటిష్ ప్రభుత్వమువారి విస్పష్టమైయుండును. ఈసభకు సంపూర్ణముగ సౌముఖ్యతని జూపి మీ రాజభక్తిని వివేకమును జూపునట్లు మీసంఘము నిశ్చయించినందుల కెంతయు మిమ్ము అభినందించుచున్నాను.

అల్పసంఖ్యాకసంఘములకు రక్షణ

భావిభారత రాజ్యాంగపద్ధతి యెంతయు విచారింపబడుచున్న సమయమున, సమస్తసంఘములకు తమ రాజ్యాంగాభివృద్ధియందొసంగబడు స్థానమును అల్పసంఖ్యాకసంఘములు అనుమానతో పరీక్షించుచుండుటలో నస్వాభావికమేమియు లేదు. మీ పత్రములోనున్న రక్షణములనుగూర్చి నా యభిప్రాయము చెప్పవలెనని మీరు కోరరు. కాని యీ సమస్యయందుగల కష్టములు, ఈవిషయమై వివిధసంఘములకు గల భయములను రౌండు టేబిల్ సమావేశము నాకు సమగ్రముగా విచారించుటకు సావకాశముండును. ఈ విషయము మీకుగూడ తెలిసియే యున్నది. రౌండు టేబిల్ సమావేశములోని చర్చలవలన గలిగిన పరిణామములమూలకముగా ఒక్క మీసంఘమునకే గాక, యితర సంఘములకుగూడ సమాధానమునకు నొక మార్గము దొరకు నని బ్రిటిష్ ప్రభుత్వమువారు మనఃపూర్వకముగా కోరుచున్నారు. ఈయుద్దేశము నెరవేరుటకుగాను సభలో వివిధ సంఘముల వారును, అన్ని పార్టీల వారును, ప్రజల పక్షమునను, సంఘముల పక్షమునను మాటలాడదగినవారును, భారత జాతీ యైక్యమునకు సాధనభూతమై, వివిధ సంఘముల హక్కులను, శ్రేయములను సమన్వయము చేసికొనగలవారును పాల్గొనుట యవసరము.

సైమన్ సంఘమునకు సహాయము

మీ సంఘము, దేశములో నితర మహమ్మదీయ సంఘములును సైమన్ సంఘమువారికి చేసిన సాయమునకు వందనము లర్పించుచున్నాను మీరు మీ యభిప్రాయములను ఆశయములను తత్సంఘము నెదుట వివరించియుంటిరి. సైమన్ సంఘమువారు యీ దేశమునకు వచ్చినప్పుడు హానికరములను, వ్యతిరేక ప్రదర్శనములను చేయరాదని 1928 సంవత్సరము జనవరిమాసములో మీరు చేసిన తీర్మానము భారతదేశములోని మహమ్మదీయులకు మార్గదర్శకమయ్యెను. నా ప్రభుత్వమువారు మీ రవలంబించిన పద్ధతి నెంతయు సల్లేయని యభినందించిరి.

మహమ్మదీయులు - శారదాచట్టము

బాల్యవివాహ నిషేధక చట్టము యెడల మహమ్మదీయుల యసమ్మతిని మీరు తెలియబరచినారు. మీ కిట్టి యభిప్రాయము నొసంగుట నాకును దుఃఖకారణమైనది మతవిషయకమగు నమ్మకములయందును, ఆచారములయందును, ఆధ్యాత్మిక స్వాతంత్ర్యమునందును యితరులు జోక్యము కలుగజేసికొనరాదని మీరు నమ్మకముగలిగియుండుట సమంజసమే. ఒక వ్యక్తియొక్క మతవిశ్వాసములనుగాని, అంతఃసాక్షిగా ఆ వ్యక్తి నమ్మిన దానినిగాని స్వీకరించి యితరులు కోపము తెప్పించుటకు కారణము కారాదని నా ప్రభుత్వమువారు గాఢముగా గోరుచున్నారు. న్యాయశాస్త్రవిషయ మిట్టి సంఘముల విషయమునగూడ మా యభిప్రాయ మదియే. కాని శారీరక నైతిక క్షేమాభివృద్ధి చేయుటకు ఉద్దేశింపబడిన సంఘ సంస్కరణములకు మార్గముగా తొలగి యుండుటయే మహమ్మదీయసంఘ సంతతియొక్క యుద్దేశ్యము కాదని నేను దృఢముగా నమ్ముచున్నాను. ఈ సమస్యను మరల సమగ్రముగా విచారించుటచేత కొందరిమనస్సులలో గల సందేహములు తొలగనవ్వునని నేను నమ్ముచున్నాను.

పాలస్తీయిన్ వ్యవహారములు

పాలస్తీను దేశమునందలి స్థితిగతులను గూర్చి యభిప్రాయ మొసంగుట నాకు సంబంధించినది కాదని మీరు గ్రహించియేయున్నారు. కాని ఆ దేశమునందలి స్థితిగతులనుగూర్చి భారతదేశమునందలి మహమ్మదీయుల యభిప్రాయము చెప్పుటకు నవకాశము ఆంగ్ల ప్రభుత్వమునకు నేను తెల్పుచుంటిని ఆంగ్లప్రభుత్వము వారును పాలస్తీను దేశీయుల ధార్మిక మతవిషయకముగు హక్కులను అన్నిటిని తప్పక రక్షించెదమని నిర్ణయించియుండిరి. ఇస్లాము గొప్పతనము ఎప్పటిగూడ వివిధసంఘముల హక్కులు గౌరవింపబడుననియు, న్యాయము నందరకు సమానముగా ప్రతిపాదింపబడుననియు మీరు నమ్మవచ్చును. ఈ విషయము మీసంఘమువారు వ్యక్తపరచిన యభిప్రాయమును భారతకార్యదర్శికి సంతోషపూర్వకముగా తెలియబరచెదను

ముగింపు

మీ ఫెడరేషను యింకను శైశవావస్థయందున్నది. కాని మీ సంఘముయొక్క ఉద్దేశ్యములను కార్యనిర్వాహకుల పట్టికను ప్రకటించినమీదట భావిసిరి యెంతగొప్పగా నుండునో తెలియుచున్నది. సంఘము దేశమునకత్యంతోపకారిగా నుండగలదనిగూడ నాకు నమ్మకముకలదు. మీ సంస్థవంటి సంస్థల యుపయోగమును హెచ్చుగా అంచనావేయుట బహుకష్టము. కేవలము తమ సంఘమునకు సేవచేయగలందులకే గాక మహమ్మదీయులకును ప్రభుత్వము వారికిని గల దురభిప్రాయములను పోగొట్టి యిట్టి సంస్థలు భారతదేశములో శాంతి స్థాపనకును, క్రమప్రభుత్వ విధానమునకును సాయపడును. ఈ యుద్దేశ్యములు రెండును శ్లాఘనీయములే. ఇదివరకు మీసంఘమునకును ప్రభుత్వమువారికిని గల అన్యోన్య భావమును యికముందు వృద్ధిచేయుటకుగూడ నివి అత్యుత్తమమైన గారంటీలని చెప్పవచ్చును. ఈ అన్యోన్యత యింక ననేకదీర్ఘవత్సరములు అవిచ్ఛిన్నముగానుండుగాకయని నేను మనఃపూర్వకముగా కోరుచున్నాను. (అ. ప్రె.)

మధుర

జనవరి, 10, 11 తేదీలలో క్విలాన్ పట్టణమున జరుగనై యున్న తిరువాంకూరు రాజ్యములోని సహకారసంఘముల మహాజనసభకు అధ్యక్షులుగా ఎన్నుకొనబడిన, గౌరవనీయులగు శ్రీయుత వేమవరపు రామదాసుపంతులుగారు 8 వ తేదీ రాత్రి బోటుమెయిలులో బయలుదేరి వెళ్లిరి. మదరాసునుండి రాష్ట్రీయ యూనియను సంయుక్తకార్యదర్శులగు శ్రీయుత నరసింహాదేవర సత్యనారాయణగారు రాష్ట్రీయయూనియన్ సహకారపత్రికాసంపాదకులగు ఎస్. కె. యజ్ఞనారాయణ అయ్యరు గారు యూనియను ప్రతినిధులుగ సభకు పంతులుగారితో వెళ్లిరి.

ది 9-1-30 తేదిని పంతులుగారు మిత్రులు మధురలో ఆగిరి. మధుర కో. ఆపరేటివు యూనియను అధ్యక్షులుగ నాగలింగం మదురై ద. ఏ. బి. యల్. గారు వారిని రైలు వద్ద సందర్శించి యాహ్వానించిరి. మధుర రామనాథు కో ఆపరేటివు సెంట్రలు బ్యాంకునకు మధ్యాహ్నము పంతులుగారు మిత్రులు విచ్చేసిరి. బ్యాంకు కార్యదర్శులగు ధర్మరాజఅయ్యరు గారు బి. ఎ. బి. యల్. ఘనతరమను కార్యదర్శులగు శ్రీనివాస రాఘవాచార్యులుగారు (రిటైర్డు డిప్యూటీ రిజిస్ట్రారు) మధుర సబు డిప్యూటీ రిజిస్ట్రారు నాగరత్నం అయ్యరుగారు మదరాసు సహకారవాదులతో జిల్లాలోని సహకారసంఘము ల పరిస్థితులనుగూర్చి ముచ్చటించిరి. డిపార్టుమెంటువారు సంఘముల కార్యనిర్వాహకము వృద్ధిచేయు విషయములోను, గౌరవ కార్యదర్శులకు సంఘములో ప్రాతినిధ్యము నిచ్చుట విషయములోను చూపుచున్న అలక్ష్యము గూర్చి మధుర సహకారులు తెలియజేసిరి. వ్యక్తి బుణాధికారము, సంఘబుణాధికారము హెచ్చు చేయుటకు గాని తగ్గించుటకు గాని డిపార్టుమెంటువారికి జోక్య ముండరాదనియు, సెంట్రలుబ్యాంకు కార్యనిర్వాహక వర్గమువారు నిర్ణయింపవలసిన దనియు, రిజిస్ట్రారు తోడ్పాటుతో సంఘసభ్యుల స్థిరాస్తి లెక్కలు అప్పు ఆస్తి స్టేటుమెంట్లు ద్వారా సంఘమునకు తెలుచున్నవి గాన, బ్యాంకు వారు సంఘమునకు మొత్తము ఆస్తిలో 8 న వంతు అప్పు నిర్ణయించిన చాలు ప్రమాదము లేదని అభిప్రాయము తెల్పిరి. ఈ పద్ధతి నమలులో పెట్టుటకై రాబోవు రాష్ట్రీయ సహకారసభలో తీర్మానము ప్రవేశపెట్టి సెంట్రలుబ్యాంకుల సమావేశములో కూడ యీ విషయము నిర్ధారణచేసి, రిజిస్ట్రారుగారు నిందుకు తగిన నిబంధనలలో మార్పు చేయుటకు ఆందోళన సలుపవలసినదిగా అభిప్రాయము తెల్పిరి.

రాబోవు మదరాసు రాష్ట్రీయ సహకారసభ యథాప్రకారము ఏప్రిలు నెలలో, ఈస్టరు సెలవుదినములలో మదరాసులో జరిగించుట బాగుండునని మధుర సహకారులు తెల్పిరి. సభలవేదిక నిర్ణయము ఈనెల 19 తేదిని రాష్ట్రీయ యూనియను కార్యనిర్వాహకసభలో నిశ్చయింపబడును. పంతులుగారు మిత్రులు మధురనుండి త్రివేండ్రం ఎక్స్‌ప్రెస్సులో క్విలాను వెళ్లిరి. ట్రావెన్‌కూరు కో ఆపరేటివు రిజిస్ట్రారు ధర్మలింగం పిళ్లెగారు మధురలో వారిని కలుసుకొని కూడా ప్రయాణము చేయుచున్నారు.

(ప్రత్యేకవిలేఖరి)



పూర్ణస్వరాజ్య తీర్మానము

కాంగ్రెసు సభాధ్యక్షులగు పండిత జవహిలాల్ నెహ్రూగారు 26 వ తేదిని జరిగెడి సభలలో ఆమోదింపవలసిన తీర్మానమును ప్రచురించిరి. ఈ తీర్మానము కాంగ్రెసు వర్కింగు కమిటీవారి పక్షమున వెలువడెను. దీనిని ఆయారాష్ట్రముల భాషలలో ననువదించి ఆమోదింపవలెనని కాంగ్రెసు సభాధ్యక్షులు గోరుటలో, దేశాభిమానులకు గౌరవమొసగిరి. దేశమునకు పూర్ణస్వరాజ్యమేల కావలసి యున్నదో, ఈ తీర్మానము తేటపరచుచున్నది. ఈ తీర్మానము సభలలో చదువబడి సభ్యుల ఆమోదము బడసిన చాలును. ఉపన్యాసములతోను, దీర్ఘప్రసంగములతోను పని యుండదు. తీర్మానమే, కారణముల నన్నిటిని చక్కగ వివరించుచున్నది. వివిధ దేశ ప్రజలవలె హిందూదేశ ప్రజలకును అభివృద్ధి చెందుటకు పూర్ణావకాశము లుండవలయును. వారి కష్టార్జితము వారికి లభింపవలయును జీవితావసరముల కట్టి కొరత యుండగూడదు. ఇది ప్రతిజాతియొక్కయు హక్కని, కాంగ్రెసు వర్కింగు కమిటీ తేటపరచుచున్నది. "స్వరాజ్యము భారతీయుని జన్మస్వాతంత్ర్య" మని, లోకమాన్య తిలకు చాటెను. ఇటులనే పూర్ణస్వరాజ్యముగూడ భారతీయుని జన్మస్వాతంత్ర్యమనుట కాక్షేపింపవీలు లేదు. దీనిని నిరాకరించుట కితరులకు హక్కు లేదు. నేడు దేశస్వాతంత్ర్యము పూర్తిగ నడుగంటినది. వర్కింగు కమిటీ వారు దెలిపినటుల, హిందూదేశము ఆర్థికముగను, రాజకీయముగను, ఆధ్యాత్మికముగను, వైజ్ఞానికముగను అధోగతియందున్నది.

ఇట్టిదుస్థితినుండి తప్పించుకొనవలయునని దేశమును కాంగ్రెసు వర్కింగు కమిటీవారు కోరుచున్నారు. ఇందుకుగాను పూర్ణస్వరాజ్యమును బడయవలయునని ప్రజలను ఎచ్చరించుచున్నారు. ప్రజల ద్వారా వచ్చురాబడి ప్రభుత్వమునకు చేకూరుచున్నది. ప్రజల ఆదాయ మతిస్వల్పము. పన్నులు పోగా వారికి మిగులునది ఇంకను స్వల్పము. బీదలగు రయితులు చెల్లింపవలసిన భూములపన్నులు అతివిస్తారముగ నున్నవి. ఉప్పుపన్ను బీదలను పీడించుచున్నది. గ్రామపరిశ్రమలు అడుగంటుటచే, జానపదుల జీవనాధారము నశించినది. సంవత్సరములో నాలుగుమాసములు పని పనిలేక కాలము గడుపవలసివచ్చుచున్నది. చేతిపనులు లేకుండుటచే, ప్రజల హస్తలాఘవము నంతరించెను. సుంకముల పద్ధతియు దేశీయపరిశ్రమలకు ప్రతిబంధకముగ పరిణమించినది. దేశభక్తులు పలువురు, విదేశములకు బోయి నివసింపవలసివచ్చినది. వీరు స్వదేశమునకు వచ్చుటకు వీలుగనుపింపకున్నది. భారతీయులు కున్నతోద్యోగములు నిరాకరింపబడుటచే, పరిపాలనా సామర్థ్యము వీరికలవడక, గుమాస్తాపనులతో వీరు తృప్తిజెందవలసి వచ్చుచున్నది. ఆయుధశాసనము, ప్రజలను నిర్వీర్యవంతులుగ గావించెను. వీరి ధైర్య సాహసము లంతరించెను

ఇట్టి దుస్థితినుండి బయల్పడుటకు పూర్ణస్వరాజ్య మవసరమని, కాంగ్రెసు వర్కింగుకమిటీవారు వెలుపుచు దౌర్జన్యముతో నిమిత్తము లేక అహింసా సాధనద్వారా గమ్యస్థానము జేరవీలగునని, తమ విశ్వాసమును వెలిబుచ్చుచున్నారు. స్వరాజ్యసంపాదనకు ఇతర దేశములు అహింస నవలంబింపలేదని చెప్పవచ్చును. కాని హిందూదేశము నూతనమార్గము ద్రొక్కుచున్నది. సంఖ్యాబాహుళ్యమువలన, భారతీయులు అహింసద్వారా తమ మనోరథము నీడేర్చుకొనగలరు. ప్రస్తుతస్థితిలో దౌర్జన్య పద్ధతి వాంఛనీయమును గాదు, సాధ్యమును గాదు. ఆధునికప్రపంచము, యుద్ధబహిష్కారమును ఆయుధవిసర్జనమును కోరుచున్నది. ఈ రెండును చేకూరుటకు, అహింసయే మూలాధారముగ నుండవలయును. అన్యదేశములు దేనిని సిద్ధాంతపూర్వముగ వాంఛించుచున్నవో, హిందూదేశము ఆచరణపూర్వకముగ దాని నవలంబింప సంకల్పించినది. అహింసాసాధనము ద్వారా, స్వేచ్ఛను బడసి, లోకకళ్యాణమునకు తోడ్పడనున్నది. గాంధిమహాత్ముడీమార్గమున దేశమును నడిపించుటకు నడుము గట్టుకొని యున్నాడు. మహాత్మునికీ సమయమున భారతీయులెల్లరును తోడ్పడి, పూర్ణస్వరాజ్యము బడయుట శ్రేయస్కరము. నిర్మాణకార్యక్రమము అహింసామార్గమునందు సుశిక్షణ నొసగును. అందుచే, 26 వ తేదినుండి నిర్మాణకార్యక్రమమున ప్రజలు నిమగ్నులై, భావ్యభివృద్ధికి తోడ్పడుటకు నిశ్చయింపవలెను.

స్వరాజ్యము బడయుటకు అహింసయే ఫలప్రదమగు సాధన మని, వర్కింగుకమిటీతీర్మానము చాటుచున్నది. అసహాయయోగము నవలంబింప గోరుచున్నది వర్కింగుకమిటీవారు అప్పుడప్పుడు ప్రకటించెడి ఉత్తరువులను ఆచరణలోనికి దెచ్చి, కార్యఫలసిద్ధికి గడంగుట యవసరము. వర్కింగు కమిటీవారు సూచించిన తీర్మానమును, దేశమంతయు నామోదించి, పూర్ణస్వరాజ్యపతాకమును ప్రతిష్ఠించుచో, దేశము కృతనిశ్చయులై యున్నదని లోకమునకు వెల్లడియగును. ప్రజలసంకల్పము బలపడును. ఇట్టిలక్ష్యమును ప్రతిపాదించుట, కాంగ్రెసుకు తప్పనిసరి యయ్యెను. సమాధానమునకై యవలంబింపదగిన మార్గముల నన్నిటిని, కాంగ్రెసునభ చేపట్టెను. కలకత్తా కాంగ్రెసుసభలో అధినివేశ స్వాతంత్ర్య ప్రదానమునకు ఒకసంవత్సరపుగడువు ఒసగబడెను. రౌండుటేబిలు సమావేశమునందు కొన్నిషరతులకు లోబడి పాల్గొనుటకు కాంగ్రెసు వర్కింగుకమిటీవారంగీకరించిరి. ఆషరతులు చెల్లింపబడక పోవుటచే లాహోరు కాంగ్రెసు మహాసభ పూర్ణస్వరాజ్య తీర్మానము, గావింపవలసివచ్చెను. ఒకమారిట్టి తీర్మానమును గావించినపిమ్మట, వెనుకకు మరలుట సాధి గాజాలదు. ఈవిషయమున ప్రజలనిశ్చయము బలపడునటుల జేయుటకే, 26 వ తేదిని స్వాతంత్ర్య దినోత్సవ మేర్పాటు చేయబడెను. ఆ సమయమున అన్ని పట్టణములందును, గ్రామములందును గావింపవలసిన తీర్మానముగూడ ప్రకటింపబడెను. ఈతీర్మానమును ఆసేతుహిమాచల పర్యంతము గల దేశమంతయు నవలంబించి, పూర్ణ స్వరాజ్యమును దౌర్జన్య రహితమార్గముల ద్వారా పొందుటకు ప్రజలు యావచ్ఛక్తిని యోగించుటకు కృతనిశ్చయులు గావలయును. సమస్త భారతీయుల దృఢసంకల్పము నెవరు నివారింపగలరు? ఆంధ్రదేశ మీసమయమున తనధర్మమును శ్రద్ధతో నిర్వహించునని నమ్మవచ్చును.

శాసనసభాప్రవేశవాదులు

ఈ సమయమున శాసనసభలలో నిలిచియుండి సహకారము నలుపవలయు నను వారిమధ్య సంధానను, ఏకీభావము కుదురుననిగాని, వీరి కెల్లరకును సమానవేదిక యేర్పడునని గాని నమ్ముట కవకాశము గనుపించదు. బొంబాయి నగరమున జమ్నాదాసు మెహతాగారు తిరిగి ఎన్నికలకు నిలువదలచిరి. వీరికి పోటీగ మితవాదులు తమ అభ్యర్థిని నిలువబెట్టుచున్నారు. కాంగ్రెసు సభ్యులు మరల ఎన్నికలకు నిలిచినను, మితవాదులు వారిని సహింప మనుచున్నారు. కేల్కారు మెహతా మున్నగువారిపై మితవాదులు కనికరము జూపగూడదన్ని, సెతల్వాడుగారు ఎచ్చరించిరి. ఇటీవల బొంబాయిలో జరిగిన మితవాదుల సంఘసభలో ముచ్చటించుచు సెతల్వాడుగారు కాంగ్రెసుతో పోరుసలుపవలయునని కోరిరి. తుదకు మితవాదులు అధినివేశస్వాతంత్ర్యమును బడయుటకు బదులుగ దేశస్వాతంత్ర్యసిద్ధికై పాటుబడెడివారి కడ్డుపడుట తటస్థింపవచ్చును. అసహాయోద్యమసమయమున నీ రీతులనే గావించిరి ఈమారును ఏ రీతుల గావింతురో సూచనలు గన్పట్టుచున్నవి. ఇంగ్లండులో చిత్రవిచిత్ర సూచనలు వెలువడుచున్నవి. ఆర్చిబాల్డుగారు మాంచెస్టరు గార్డియనుపత్రికకు వ్రాయుచు, రౌండుటేబిలు సమావేశమును మానివైచి, కాన్స్టిట్యూయెంటు అసెంబ్లీ నేర్పరుపవలయునని కోరుచున్నారు. ఇట్టి అసెంబ్లీ తయారు చేసెడి విధానమును పార్లమెంటుసభ కర్పింపవలయునట. దీనినయినను, సైమనుకమిషను రిపోర్టు వెలువడిన పిమ్మటనే ఏర్పరుపవలయునట. సర్ ఆర్థరు కానన్ డాయలు గారు భూతప్రపంచమును వదలి, తమదృష్టిని హిందూదేశమువంకకు ద్రిప్పిరి. రాజభక్తిపరులందరను తమవంకకు చేర్చుటకు, ప్రభుత్వమువారు ప్రచారము సలుపవలెగాని, మిన్నకయూరకుండుట పాడిగాదని, వీరు ఎచ్చరించిరి. సర్ మైకేల్ ఓడ్వాయరు గారు ఇండియాప్రభుత్వము వివేకమును కోల్పోయెనని నిందించుచు, ప్రస్తుతసమయమున తీవ్ర నిర్బంధప్రయోగము జరుగనిచో, అపిమ్మట చిక్కులు తటస్థించునని మందలించుచున్నారు. మాకాం సేనానిగారు, మితవాదులనుగూడ నిరసించుచు, రాజప్రతినిధిప్రకటనమునకు వీరు అపార్థము జెప్పిరని చాటుచున్నారు. మొత్తముమీద, మితవాదులును, శాసనసభాప్రవేశవాదులును, నిర్బంధప్రయోగమునకు చేయూత నొసగి కాంగ్రెసు ప్రచారమునకు విఘ్నములు గలిగింపగల్గుదురుగాని, దేశాభీష్టసిద్ధి

కుసుమంతయు తోడ్పడజాలదు. డెయిలీ హెరాల్డు పత్రికకు వ్రాయుచు, సంపూర్ణస్వాతంత్ర్యేచ్ఛ న్యాయమైనదని గాక్ష్ట్రైగారు తెలిపిరి. బ్రిటీషు వారు సీనాఃరిపోవక్రిందనుండుట కోరక ముహూర్తమయినను సహ్నరింతురాయని, వీరడుగుచున్నారు. అటులగానప్పుడు, భారతీయులకోర్కెలెటుల అక్రమమని వీరడుగుచున్నారు. సంపూర్ణస్వాతంత్ర్యము గోరువారు ద్రోహులెంతమాత్రముగారనియు, స్వలాభముకొఱకు దేశమును విక్రయించు నలఖిలదేశ రాజ్యస్వాతంత్ర్యవాదులే ద్రోహులనియు, గాక్ష్ట్రైగారు బర్కెన్‌హెడ్డుప్రభువుగారికి జవాబిచ్చుచున్నారు. ఖిల్సులు పక్షము నేర్పరుపనెంచిన డాక్టరు మూంజీ గారు మితవాదుల వైఖరిని ఖండించుచు, సెతిల్ వాడుగారి బెదరింపును నిరసించుచున్నారు. కాంగ్రెసు పక్షము సాధింపలేని, సాంఘికసఖ్యసమస్యను మితవాదులు సాధించుట యసంభవమని రోచుచున్నారు. ఇట్టి పరస్పర విభేదములమధ్య సహకారవాదులలో ఏకీభావము గుదురదనిగాని, వీర కార్యక్రమము వీరనుసరించెదరనిగాని తోచదు. కాంగ్రెసు ప్రయత్నములను నిరోధించుటకు మాత్రము వీరి చాకచక్యము తోడ్పడవచ్చును.

రాజప్రతినిధి. రౌండుటేబిలు సమావేశము

రాజప్రతినిధి యగు ఇర్వీను ప్రభువుగారు బొంబాయి మహామ్మదీయుల విజ్ఞాపన కిచ్చిన ప్రత్యుత్తరమునందు, రౌండుటేబిలు సమావేశమును గూర్చి రయొకింత ముచ్చటించిరి. ఈ సమావేశమునందు వివిధ సంఘములకును ప్రాతినిధ్య మొసగబడునని, రాజప్రతినిధి ప్రసంగము బట్టి గ్రహింపవచ్చును. అన్నిపక్షములవారికిని అన్నిసంఘములవారికిని అంగీకారయోగ్యమగు విధానము తయారగునని, రాజప్రతినిధిగారాశించిరి. ప్రస్తుతసందర్భముల జూడగ, రౌండుటేబిలు సమావేశమునందు, తక్షణ అధినివేశ స్వాతంత్ర్యవిధానమునకు సంబంధించిన విశాలప్రశ్న వెనుకబడి, అల్పసంఖ్యాక సంఘముల హక్కులకు సంబంధించిన వివాదములు పైకి వచ్చుననియు నూహింపవచ్చును. సెంట్రలు కమిటీవారిలో నిట్టి ప్రశ్నగూర్చియే తగాదా లేర్పడెను. రౌండుటేబిలు సమావేశము గూడ ఇట్టివివాదములతో నంతమొందిన వింతగలుగదు.

మధ్యరాష్ట్ర శాసనసభ : తాంబేగారు లేకుండుట

మధ్యరాష్ట్ర శాసనసభలో రాఘవేంద్రరావుగారొకప్రశ్న నడిగియుండిరి. ఇంతకు పూర్వము ప్రభుత్వ కార్యనిర్వాహకసభ్యులగు తాంబేగారు, శాసనసభా నాయకులుగ నుండిరి. వీరిపుడు గవర్నరుగ నియమింపబడుటచే, శాసనసభకు హాజరుగారయిరి. వీరు హాజరు గాకుండుటవలన, చాల నష్టము గల్గెననియు, గవర్నరుగారు శాసనసభ్యులుగారను సూత్రము సార్వభౌమునిచే నియమింపబడిన గవర్నరులకు మాత్రమే వర్తించును గాని తదితరులకు వర్తింపదనియు, రాఘవేంద్రరావుగారు వాదించిరి. వీరడిగినప్రశ్నపై శాసనసభాధ్యక్షు లెట్టి ఉత్తరువును గావించెదరో చూడవలయును.

పార్లమెంటుసభ : హిందూదేశము

లేబరుపక్షమునకు రాబోవు ఎన్నికలలో సంఖ్యాబలము లేకుండునటుల చర్చిల్‌గారును, లాయుడుజార్జిగారును బ్రిటీషుప్రజలను పురికొల్ప జూచుచున్నారని, తెలియుచున్నది. హిందూదేశప్రశ్న విషయమున, పార్లమెంటుసభకు ఎన్నికలు తప్పక జరుగునని వీరు భావించుచున్నారట. ఏతీరుననయినను, లేబరు ప్రభుత్వమును తొలగించిన, హిందూదేశమునకు విశాలసంస్కరణముల నొసగెదరను భీతి దొలగిపోవును. అందునిమిత్తము కన్సర్వేటీవుపక్ష ప్రముఖులగు చర్చిల్‌గారును, లేబరుపక్ష ప్రముఖులగు లాయుడుజార్జిగారును, చేతులగలుపుట వింత గాదు. మరల నొక కొయలిషనుపక్షము నేర్పరుపవలయు నని వీరి సంకల్పము. ఈమారు హిందూదేశప్రశ్ననిమిత్తమే నూతన పక్షమేర్పడగలదు. భావి పరిణామ మెటు లుండునో చూడవలయును.

తిరువాన్కూరు శాసనసభ్యులహక్కులు

బ్రిటీషు ఇండియా శాసనసభలలో సభ్యులు గావించెడి ప్రసంగములకు వారిపై మానసష్టము మున్నగు చర్యల దెచ్చుటకు వీలుండదు. ఇట్టి హక్కునే, తిరువాన్కూరు మహారాణీగారు, తిరువాన్కూరు శాసనసభ్యుల కిచ్చుటకు సమ్మతించుట సమంజసముగ నున్నది. స్వదేశ సంస్థానములలో బాధ్యతతో గూడిన పరిపాలనమును ప్రవేశపెట్టు కాలదియు, ప్రజాప్రతినిధిసభలగౌరవ మతిశయింప గలదు.

సతీంద్రనాథసేను

మరల ఆహారనిరసనవ్రతము నవలంబించుట

బారిసాలు, జనవరి 17:— పట్టుకోవాలి సత్యాగ్రహ నాయకుడగు సతీంద్రనాథసేనుగారు జామీనుఇవ్వక మరల కారాగృహమున ఆహార నిరసనదీక్ష నవలంబించిరని తెలియుచున్నది.

(ఫ్రీ ప్రెస్.)

షౌకతాలీగారి పర్యటనము

బొంబాయి, జనవరి 17:— కేంద్ర ఖిలాఫతు సంఘపు కార్యదర్శియగు మవులానా మహమ్మదు ఇర్ఫానుగారు ఈక్రింది ప్రకటనను గావించుచున్నారు. మౌలానా షౌకతాలీగారు ఈనెల 20-వ తేది బొంబాయినుండి లాహోరునకు ప్రయాణ మగుదురు. మార్గమధ్యమున వీరొకదినము ఢిల్లీలో నిలచి మవులానా కియఫతుల్లా, మవులానా సాహెదా ఫ్రారు గార్లతో కలసి మాట్లాడెదరు. 28 వ తేది లాహోరు చేరెదరు. పంజాబునందంతయు వీరు పర్యటన మొనర్చెదరు. పంజాబు పర్యటనము ముగిసిన పిమ్మట సంయుక్తరాష్ట్రము లందు పర్యటన మొనర్చెదరు. (అ. ప్రె.)

స్వాతంత్ర్యదినోత్సవము

బొంబాయి కాంగ్రెసు సంఘముల ఏర్పాటులు

బొంబాయి, జనవరి 17:— 26 వ తేదిని స్వాతంత్ర్య దినోత్సవములను జరుపు విషయమై తగు ఏర్పాటులు గావించుటకు జిల్లా కాంగ్రెసు సంఘముల ప్రతినిధులను బొంబాయి రాష్ట్రీయ కాంగ్రెసు సంఘమువారు సమావేశపరచియుండిరి. ఈ క్రింది కార్యక్రమము రాష్ట్రమునందంతట నవలంబింపబడవలెనని తీర్మానింపబడెను. ఉదయము 8 గంటలకు జాతీయ పతాకోత్సవము జరుగును. పిమ్మట పౌరసభ జరుగును. పౌరసభ ముగియగనే ఊరేగింపు జరుగును. పిదప అమ్మట కాంగ్రెసు సభ్యులను చేర్చుట ఊరేగింపునందు ప్రధానాంశముగ నుండును. సాయంకాలము 6 గంటలకు నాటకశాలయందు వివిధ జాతీయసంస్థల యాజమాన్యమున పౌరసభ జరుగును. ఆ సభ యందు స్వాతంత్ర్య తీర్మానము ఆమోదింపబడును. (ఫ్రీ ప్రె)

శాసనసభ్యుల రాజీనామాలు

వంగరాష్ట్రసభలో 84 గురు రాజీనామాల నిచ్చిరి

రంగపురాలు చౌదరిగారు రాజీనామా నిచ్చిరి. వీరితో మొత్తము 84 మంది రాజీనామాల నిచ్చిరి.

సంయుక్తరాష్ట్రముల శాసనసభలో 9 మంది మాత్రమే రాజీనామాల నిచ్చిరి. (ఫ్రీ ప్రె.)

మహమదు షరీఫుగారు రాజీనామా నిచ్చిరి. మొత్తము 22 మందిలోను వీరితో గూడ 9 మంది మాత్రమే రాజీనామా నిచ్చిరి. (అ. ప్రె.)

భారతశాసనసభ

యూసఫ్ ఇమాముగారు రాజీనామాను పంపిరి.

(అ. ప్రె.)

కేంద్ర శాసనసభ్యుల రాజీనామాలు

ఇండియా గజెటు ప్రకటన

ఢిల్లీ, జనవరి 17:— భారతశాసనసభలో ఈ దిగువ పేర్కొనబడినవారు రాజీనామాలు పంపిరనియు వారి రాజీనామాలు అంగీకరింపబడినవనియు ఈ వారపు ఇండియా గజెటునందు ప్రకటింపబడినది:— (1) ద్వారక ప్రసాద మిశ్ర (సంయుక్తరాష్ట్రములు) 2. యస్. శ్రీనివాసయ్యంగారు 3. ఆర్. కె. షణ్ముఖం శెట్టి, 4. ఎ. రంగస్వామిఅయ్యంగారు, (మద్రాసు) 5. యస్. సి. దత్తు, (అస్సాము) 6. యస్. సి. సిన్హా, (బీహారు), 7. జెల్కి (బొంబాయి) శ్రీ షెర్వాని, 9. షాపి అహమదు కిద్వాయిగార్లు (సంయుక్తరాష్ట్రములు).

మాలవ్యా, డా. యం. రామారావు వి. రామదాసు పంతులు గార్లు స్టేటుకౌన్సిలు సభ్యత్వమునకు రాజీనామా ఇచ్చినట్లుగను వారి రాజీనామాలు అంగీకరింపబడినట్లుగను ప్రకటింపబడినది.

ఈ దిగువ ప్రకటింపబడిన నియోజకవర్గములందు ఎన్నికలు జరుగవలయునని గజెటు ప్రకటన గావింపబడినది:— భారత శాసనసభ— టి. ప్రకాశం, ద్వారక ప్రసాదు మిశ్ర, పండిత మోతీలాలు నెహ్రూ, లాలా హంసరాజు, జమ్నాదాసు మెహతా, శ్రీనివాసఅయ్యంగారు, యస్. సి. దత్తుగార్ల నియోజకవర్గములు.

స్టేటుకౌన్సిలు సభ:— మహేంద్రప్రసాదు, సేఠ్. గోవిందదాసు, రామప్రసాద ముకర్జీ, కుమారశంకరరాయి, మాలవ్యాగార్ల నియోజక వర్గములు. (అ. ప్రె)

కేంద్రశాసనసభలు

ఎన్నికలు జరుగుతేదీలు

ఢిల్లీ, జనవరి 17:— ప్రకాశంగారిరాజీనామాచే ఏర్పడిన ఖాళీని పూర్తి చేయుటకు గోదావరి జిల్లా ఓటర్లు మార్చినెల 20 తేదీలోపుగ భర్తీచేయవలయుననియు, శ్రీనివాస అయ్యంగారుగారి రాజీనామాచే ఏర్పడిన ఖాళీని మద్రాసునగర ఓటర్లు మార్చి 20-వ తేదిలోపుగ భర్తీచేయవలయుననియు గజెటుప్రకటన గావింపబడినది. (ఫ్రీ ప్రెస్)

సర్ కావసజి జహంగీరుగారు పోటీచేయనుండుట

బొంబాయి, జనవరి 17:— జమ్నాదాసు మెహతాగారు భారత శాసనసభ్యత్వమునకు రాజీనామా ఇచ్చుటచే ఏర్పడిన ఖాళీస్థానమునకు సర్ కావసజి జహంగీరుగారిని అభ్యర్థిగ నిలుపుటకు బొంబాయి మితవాదులు తీర్మానించిరి. (అ. ప్రెస్.)

---

40 అంగుళముల మంచుపడుట

కాశ్మీరుస్థితి

శ్రీనగరు, జనవరి 17:— కాశ్మీరమున చలి అత్యధికముగ నున్నది. పోతువారమునుండి విరామములేక మంచు పడుచున్నది. శ్రీనగరమున 12 అంగుళములు, గ్రామాంతరములందు 40 అంగుళములు మంచు నిలిచియున్నది. రోడ్లపై ప్రయాణ మొనర్చుటకు వీలులేదు. (ఫ్రీ ప్రెస్.)

సంపాదకుడు విడుదలచేయబడుట

అహమదాబాదు, జనవరి 17:— బొంబాయి అల్లరులను ప్రభుత్వమువారే ప్రోత్సహించిరని వ్యాసము ప్రకటించినందు లకు నవశక్తి సంపాదకుడు శిక్షింపబడెను. నేటిదినము వారు విడుదలయ్యెను.

జాబులు

శ్రీవసుమూర్తివారి ప్రమోదసంవత్సర పంచాంగము

శ్రీమద్వసుమూర్తి విశ్వపతి సిద్ధాంతి కాకినాడ గారిచే గుణింపబడిన యీపంచాంగము నందు కొంటిమి మామూలు విషయములన్నియును శంఖుస్థాపనాది కూపారంభాంతము 19 శుభకర్మలకు అనుకూలములకు ముహూర్తములు తెలిపెడు నక్రమును గూడ నిందుగలవు. వెల 20 పేజీలు. వలయువారీ అడ్రెసుకు వ్రాయవలెను.

బొగ్గవరపు బ్రహ్మన్నశాస్త్రిగారు, పొస్టగుపేట, జగన్నాథపురం, కాకినాడ, తూర్పుగోదావరి.

కాకినాడ తాలూకా కాంగ్రెసుసంఘము

ఈ సంఘ సాధారణసభ అత్యవసరముగా 22-1-1930 తేది బుధవారము ఉదయము 8 గంటలకు కాకినాడ పురమందిరమున జరుగును గావున సభ్యులందరు తప్పక రాగోరుచున్నాను. కార్యదర్శి రాజీనామాను గురించియు, ప్రస్తుత కార్యక్రమమును గురించియు యితరవిషయముల గురించియు ఆలోచింపబడును.

పారుపూడి సత్యనారాయణ,
(కాకినాడ తాలూకా కాంగ్రెసు సంఘాధ్యక్షుడు)

పుత్రోత్సవము

అఖిలభారత దేశీయమహాజనసభ అధ్యక్షులగు పండిత జవహర్లాలు నెహ్రూవంటి పుత్రునిగనిన పండిత మోతీలాలు నెహ్రూ ధన్యులు. ప్రాచీన ఆంధ్ర నదికి వారియొక్క పుత్రునియోగ్యతలు పరిపోవుచున్నవి. శ్రీ పుత్రోత్సాహము తండ్రికి, పుత్రుడు జన్మించినపుడు పుట్టదుధరలో, పుత్రునిగను గొనియాడగ, పుత్రోత్సాహంబు నాడు పొందురు సుమతీ! అను వటుల ఇట్టి నీతిలక్షణములు అన్నియు నేటి కాంగ్రెసుఅధ్యక్షునియందు గలవు. నేటికాలమున తండ్రికి ఎట్టి ఉత్సాహము కలిగించిరో! భావికాల భారతరాజకీయములయందు అట్టి మార్పులను కలిగించి భావిసంతతికి మార్గదర్శకులై వెలుగలరని విశ్వసించుచున్నారము.

కోన ఆదినారాయణవర్మ.

శ్రీకస్తూరిదేవి విద్యాలయము, నెల్లూరు

పై విద్యాలయ సహాయార్థము సింహపురి మిత్రమండలి వారు 25-1-30 శనివారము రాత్రి 9-30 గంటలకు నెల్లూరు శ్రీకృష్ణసినిమాహాలులో శ్రీ శ్రీ ముత్తరాజు సుబ్బారావుగారిచే రచియింపబడిన తులాభారనాటకమును ప్రదర్శింతురు. నారదుని రంగమార్తాండ కపిలవాయి రామనాథశాస్త్రిగారు(బెజవాడ), కృష్ణుని పలివేటి శ్రీమన్నారాయణమూర్తిగారు(గుంటూరు)వసంతకుని టి. యస్. సుబ్రహ్మణ్యంగారు(నెల్లూరు), సత్యను నటభూషణ వి. వి. నరసింహశాస్త్రిగారు (ఒంగోలు) రుక్మిణీనటపుష్ప కే. యస్. నరసింహారావుగారు (గుంటూరు) కాన, ఎల్లరును నాటకమునకు విచ్చేసి విద్యాలయమునకు సాయపడ ప్రార్థితులు.

పొణకా కనకమ్మ,
కార్యదర్శిని.

బెజవాడ పట్టణకాంగ్రెసుసంఘము

ఈ సంఘ మహాజనసభయు, కార్యనిర్వాహక సభయు యీనెల 19 వ తేది ఆదివారం సాయంత్రము 4 గంటలకు ఈ సంఘ కార్యాలయములో జరుగును. చర్చింపవలసిన విషయములు చాలముఖ్యములు. కనుక సభ్యులెల్లరు తప్పక విచ్చేయ ప్రార్థితులు.

విషయములు

(1) లాహోరు కాంగ్రెసు మహాసభా తీర్మానములు.

(2) సంపూర్ణ స్వాతంత్ర్య దినోత్సవము.

(3) [illegible] లాలు సాంబమూర్తి గారికి స్వాగత సన్మానము

(4) కాంగ్రెసు సభ్యులను చేర్పించుట.

(5) కార్యదర్శి ప్రవేశపెట్టు యితర విషయములు.

వరా:— ఈ సంఘ కార్యాలయము తిలక్ పేట (గవర్నరుపేట) లో వెలయుచున్న బ్రహ్మశ్రీ ముద్దా సుబ్బయ్య పంతులుగారి మేడలో గలదు

బెజవాడ, 16-1-1930 } పొణుకుమాటి వెంకటనాగభూషణం, కార్యదర్శి.

గుంటూరుజిల్లా యిరిగేషన్‌బోర్డు మీటింగు-రేపల్లె

హెచ్చుమంది రైతులకు యిరిగేషన్‌బోర్డు అనవసరోకటి యున్నదనియు, ఆ బోర్డుసభ్యులు కొన్ని మీటింగులకు జరుపుచున్నారనియు పెక్కురైతులకు తెలియదు. గుంటూరుజిల్లాకు ప్రత్యేకబోర్డు క్రిందటిసంవత్సరము జూలై నెలలో ప్రభుత్వము వారు యేర్పరచినారు. ఆ బోర్డుకు ప్రొఫెసరు జీ. రంగనాయకులుగారు (అధ్యక్షులు) ప్రెసిడెంటుగా యెన్నుకొనబడిరి. దానియందు రావుసాహెబు కె. వెంకటరంగయ్యగారును, పుప్పాల ఆదినారాయణశర్మగారున్ను, వి. వెంకటసుబ్బారావుగారును, పుల్లిపాటి జమీందారు గారున్ను సభ్యులుగా నున్నారు. ఈ బోర్డుయొక్క ప్రథమమీటింగు పెదవడ్లపూడిలో జరిగినది, దానికి నల్గురుసభ్యులు వచ్చిరి. స్పెషలు సీ॥ మెల యాక్సిక్యూటివ్ యింజనీయరుగారును వచ్చిరి. సుమారు మూడువాల్మువందల రైతులు చుట్టుపల్లె గ్రామాదుల నుండి హాజరైరి. అనేకముఖ్యమైన తీర్మానములను బోర్డువారు చేసిరి.

ఆ తీర్మానముల ఫలితముగా రేపల్లెతాలూకాలోని మరుగుకాల్వ నొకదానిని ప్రభుత్వమువారు బాగు చేయబోవుచున్నారు. తీసుడలింపు స్పెషల్ సబ్ డివిజను వచ్చే బడ్జెటులో [illegible] చేయబోవుచున్నారు.

రెండవ మీటింగు మట్లూరులో జరిగినది. దానికి ఎగ్జిక్యూటివ్ యింజనీయరు, నల్గురు సభ్యులువచ్చిరి. గుంటూరు తాలూకా రైతుల, యిబ్బందులగూర్చి తీర్మానములు జరిగినవి. ప్రత్యేకముగా సూపరింటెండెంటు యింజనీయరుగారు కొల్లిమర్లలాకులతో కొన్ని తూములను తెరచియుంచి, మెట్ట గ్రామాదుల మరుగు యిబ్బందులను తగ్గించుటకు పూనుకొన్నారు.

మూడవ మీటింగు యీనెల 19 వ తేదిన, రేపల్లెలో జరుగబోవుచున్నది. స్పెషలు యింజనీయరుగారు, ఎగ్జిక్యూటివ్ యింజనీయరు యీసభకు వచ్చుదురని తెలియుచున్నది. రైతులందరు ఆదివారము వచ్చి, యిరిగేషన్‌బోర్డు ప్రెసిడెంటుగారికి తమ యిబ్బందులను తెల్పి, సక్రమముగ తీర్మానముల చేయించుకొనుట మంచిది. రైతుపెద్దలు, ప్రతిబోర్డులోని రైతు ప్రతినిధులు యింజనీయరు [illegible] కలుసుకొని, యిరిగేషను ఫలక యిబ్బందుల నివారణచేయుటకు తగు మార్గముల విచారించుటకు యింతకంటె మంచియవకాశము సంవత్సరములో రాదు

కె. వి. సుబ్బయ్య

యస్. ఐ. ఏ. ఏ. టెన్నిసు పందెములు

డబుల్సులో గతవత్సరము వెండిగిన్నె బడసినవారు ఓడిపోవుట

నిన్న సాయంకాలము యస్. ఐ. ఏ. ఏ. టెన్నిసు పందెముల మూడు ఆటలు జరిగెను. ఈ మూడు ఆటలున్ను పురుషుల డబుల్సుకు సంబంధించినవే. గత వత్సరమున పురుషుల డబుల్సులో బహుమతిగా వెండి గిన్నె బడసిన జి. చెంగయ్య ప్రసాద్ గారు నిన్న సాయంకాలము ఓడిపోయిరి. వీరిని ఏ. సాంబశివరావు వి. మాధవరావుగార్లు ఓడించిరి. సాంబశివ రావు మాధవరావుగార్లు చాల చాకచక్యముతో నాడి అనుభవము కలిగిన ప్రసాద్ ప్రభృతులను ఓడింపగలిగిరి. ప్రసాద్, చెంగయ్యగార్లు మొదటి సెట్టునందు అంతగా బాగుగ నాడకపోయినను రెండవ, మూడవ సెట్టులలో తమ శక్తిసామర్థ్యములకు లోపము లేక ఆడిరి. అయినప్పటికిని సాంబశివరావు మాధవరావుగార్లు ఒకే రీతిగ నాడుటచే వారు గెలువగలిగిరి. మరి రెండు డబుల్సు ఆటలు అంతగా ఆకర్షణీయముగ నుండలేదు.

నిన్నటి (17-1-30) ఫలితములు

పురుషుల డబుల్సు

ఏ. సాంబశివరావు వి. మాధవరావుగారు జి. చెంగయ్య కే. ఆర్. ప్రసాద్ గార్ల నోడించిరి. 6-2, 1-6; 6-2.

యం. వెంకటనారాయణరావుగారు అతని సహాయకారి యిరువురును యస్. యం. గోపాలశెట్టి అతని సహాయకారిని ఓడించిరి. 6-4, 7-3.

ఈ పెస్ అతని సహాయకారి పూర్ణచంద్రరావు కనకాంబరరావుగార్ల నోడించిరి. 3-6; 6-2; 6-3.

రేపటిఆటలు (19-1-30)

పురుషుల డబుల్సు

ఆర్. వర్మా అతని సహాకారి టి. జి. సింగారవేలు అతని సహాకారితో నాడెదరు.

పురుషుల సింగిల్సు

ఏ. జే. స్టీఫెన్ గారు యస్. వెంకటరావుగారితో నాడెదరు.

టి. యస్. నటరాజన్ గారు యం. నారాయణన్ గారితో నాడెదరు.

సి. కే. మల్లెన్ గారు వెంకటనారాయణరావుగారితో నాడెదరు.

యోగశరీరవ్యాయామ పటము

ప్రకాశకులు-బ్రహ్మచర్య పబ్లిషింగు హౌసు కెంగరీ, బెంగుళూరు

బెంగుళూరులో అడ్వకేటు శ్రీయుత ఎస్. సుందరం గారు స్వయముగా నీ ఆసనముల నన్నిటిని వేసి తీయించిన 14 బ్లాకులు యీపటమునందు కలవు. ఇది తెలుగులో ముద్రింపబడెను. ప్రతి ఆసనమునుగూర్చిన బ్లాకుక్రింద ఆసనములను వేయవలసినపద్ధతికూడ చక్కగా వివరింపబడెను.

(1) పద్మాసనము, (2) సర్వాంగ ఆసనము, (3) మత్స్య ఆసనము, (4) యోగముద్ర ఆసనము, (5) ఉత్థానపాద ఆసనము, (6) శీర్ష ఆసనము, (7) మయూర ఆసనము, (8) భుజంగ ఆసనము, (9) ధనురాసనము, (10) అర్ధమత్స్యేంద్ర ఆసనము, (11) పాదహస్త ఆసనము, (12) పశ్చిమోత్తాన ఆసనము, (13) ఉష్ట్ర ఆసనము, (14) శాలి ఆసనము అను 14 ఆసనములనుగూర్చి యీ పటమున వివరింపబడెను. ఆరోగ్యనియమములను, యోగాభ్యాసమునకు సూచనలునుగూడ నిందు గలవు. ఇది పెద్దలు డెమ్మీ సైజు కాగితముమీద ముద్రింపబడినది. ఇది ఎల్లవారికిని అత్యంతోపయుక్తమైనది. దీనివెల 4 అణాలు. పోస్టేజీ ఒక అణా. మొత్తము అయిదణాలు మని-ఆర్డరుద్వారా పంపినవారికి పటమును బడయగలుగుదురు.

వైద్యపరిశోధక ప్రతిష్ఠాపన

భారత శాసనసభ ఆర్థిక స్థాయిసంఘమువారు గ్రాంటును ఆమోదించుట

ప్రతిష్ఠాపన ఎచ్చట నుండవలయునను విషయమై చర్చ అపుడల చేయబడుట

ఢిల్లీ, జన 17:—నేటి దినము భారత శాసనసభ ఆర్థిక స్థాయిసంఘమువారు వైద్య పరిశోధన ప్రతిష్ఠాపనకు ప్రభుత్వమువారు కోరిన గ్రాంటు విషయమై చర్చ సలిపిరి. ఈ ప్రతిష్ఠాపనము డేరాడూనులో స్థాపింప వలయునని ప్రభుత్వమువారు సూచించిరి. డాక్టరు మూంజీగారు ఆక్షేపించుచు ఇట్లు చెప్పిరి:- ఈ ప్రతిష్ఠాపనము డేరాడూనులో స్థాపించు విషయమై భారతదేశమున వైద్యవృత్తి నవలంబించువారికి తీవ్రముగ ప్రతికూలాభిప్రాయమున్నది. ప్రభుత్వమువారు ఈ అభిప్రాయమును తిరస్కరించి డేరాడూనులోనే ఈ ప్రతిష్ఠాపనము నేర్పరచిన ఈ దేశపు వైద్యుల సానుభూతి ఈ ప్రతిష్ఠాపనకుండదు. ఈ భూమ్యంతియూ వృథమగును. ఈ ప్రతిష్ఠాపనము నిర్వహించుటకు డైరక్టరులను, అసిస్టెంటు డైరెక్టరులను నియమించుటకు రిక్రూటింగు బోర్డు నేర్పరుపవలెను. ఈ బోర్డునందు వైద్యవృత్తియందున్నవారికి తగు ప్రాతినిధ్యముండవలెను. ఈవరకులు ప్రభుత్వమువారు అంగీకరించిన ఈ గ్రాంటును మేము ఆమోదించెదము.

ప్రభుత్వసభ్యుడు ఈ ఆక్షేపణలకు ప్రత్యుత్తర మిచ్చుచు ఇట్లు చెప్పిరి:— ఈ ప్రతిష్ఠాపన ఎచ్చట నుండవలయునను విషయమై ప్రస్తుతము ఎట్లు నిర్ణయము గావింపకుండుటకు ప్రభుత్వమువా రంగీకరించెదరు. ఈ విషయమై వైద్యవృత్తియందున్నవారి అభిప్రాయములను తెలుసుకొని తగు నిర్ణయమును గావించెదరు. ప్రతిష్ఠాపనకు డైరక్టరులను నియమించుటకు రిక్రూటింగు బోర్డును ప్రభుత్వమువారు నియమించెదరు."

ప్రభుత్వసభ్యు డిచ్చిన వాగ్దానము ననుసరించి స్థాయిసంఘమువారు గ్రాంటును ఆమోదించిరి.

వాయువిమానపు పర్యాటనలయందు భారతీయ యువకులకు శిక్షణ గరుపవలయునను షరతుపై వాయువిమానముల సంఘ గ్రాంటు లనిచ్చుటకు సంఘమువారు తీర్మానించిరి. (అ. ప్రె)

బందబీల సత్యాగ్రహము

కలకత్తా, జనవరి 17:—వంగరాష్ట్ర ప్రభుత్వపు ఎక్జిక్యూటివు కౌన్సిలు సమావేశము ఇటీవల జరిగినదనియు అందు బందబీల సత్యాగ్రహముపై చర్చ జరిగెననియు, గౌరవకరమగు రాజీ కుదురుటకు అవరోధము కల్పింపకూడదనియు తీర్మానింపబడెననియు లిబర్టీపత్రిక ప్రకటించుచున్నది. (ఫ్రీ ప్రెస్)

కల్లికోటరాజాగారిని గౌరవించుట

ఈ నెల 13వ తేదిని కల్లికోట-అటగాడ్ రాజాసాహేబు, ఎం. ఎల్. సి. యగు శ్రీ రాజా రామచంద్ర మర్దరాజదేవ్ బహద్దరువారి జన్మదిన మహోత్సవ సభాసమయంబున బెర్హంపురములోని గవర్నమెంటు ఇంజినీరింగ్ మెడికల్ స్కూల్ హాస్పిటలు వందు రెసిడెంటు మెడికల్ ఆఫీసరు అగు శ్రీయుత డాక్టర్ పాలకోదేటి వేంకటకృష్ణారావుపంతులు (ఎం. బి., అండ్ బి. ఎస్.) గారు శ్రీవారి గుణగణములను కీర్తిసామర్థ్యములను గొనియాడి, ఒక మహత్తరోపన్యాసమిచ్చి సంతోషింపజేసిరి. అనంతరము ఒక్కపట్టారము రామానుజాచార్యులగారు ఈ క్రింది నవరత్నమాలికను జదివి, శ్రీవారికి బహుమానము సమర్పించిరి.

నవరత్నమాలిక

శా॥ శ్రీసుంతంబగు కల్లికోట యటగాడ్-శిష్టప్రభూ! శ్రీరజ
క్షేమం బందుచు సీరిసర్వములతో - శ్రీరూపిలాసంబుతో
సామ్రాజ్యాంబుతో పెంపుగూడి యెదుగుల్-సత్కర్మనిష్టల్ మది
సామర్థ్యంబులు గల్గి వర్తిలగ, నీ - సంతోష మేపారతన్!

తే॥ రామచంద్రుండు భువనైక - రక్షకుండు
సకలసౌభాగ్యదాతయు - సలలితముగ
నొసగుచుండె మీకు సత్కీర్తి - నోము ఫలము
రామచంద్రాఖ్య భూపాల! - రమ్యశీల!

సీ॥ అతిలక్ష్మిరిష్టు - లటగాడురాజన
కీలను నిత్యుడుగాక - యిల్లు సిరులు!
అంబికాపద సేవ - లటగాడువిభునకు
కరుణ నిర్మలముగాక - పరమశుభము!
అజానశీలము - లటగాడువిభునకు
లలి విద్యరథులర్థ - లాభములను!
అలరశీలమున్నది - అటగాడు చేతను
సంపదశాశ్వతంబు - సంపాదగ్రత్తి!
అలరార రాజ్యంబు - నటగాడు ధరిత్రకు
దీర్ఘాయు వొసగుత - దీప్తి పరర!
అల్లబగ వ్యక్తి - యటగాడు రాజునికి
శుభాయు మిగావుత - విమలబుద్ధి!
సింహాసనేంద్రుండు - సింహారిక్రమ మిమ్ము!
శ్రీకారుణ్యనాథుండు - చింత మండు!

తే॥ అందముగ జగజ్జన్మభూ దా - వంద మిమ్ము
సిద్ధగణపతి తెక్కొక్క - సిద్ధి యొసగు
కార్తికేయుండు చిరతర - కీర్తి యొసగు!
గరుడధ్వజవరదు డొసగును - ఘనబలంబు!
పింగళాంబికుడొసగును - విజయఫలము!

ఉ॥ ఆశ్వమేధగ్రహ —
రాజరాజమహాంబ సిరి - రత్నగర్భసకలక్
శ్రీ మంచు కార్తీక చేతి - శ్రీప్రజమువు గాంచియుండు
గాంధర్వుణాలి నర్తక - నాకాశపుతులక్
బాలకృష్ణు - బాలామృత - బొప్ప రా! జయపరీ!

ఉ॥ అశ్వాసస్త్రము —
కుల్లపుత్రరంబువందు - కథగంగాజ విడుదమగ
కుక్కుటేశ్వర దిక్కువందు - శోభిలంగ వంది రా!
కల్లరిపురరాజ నీవు - సంపుగాచు పసడియుద్ధ
కుల్లపుసంప్రదేశ - కురుములోని లంకపూ!

గంల॥ అల్పృద్ధ దేవరాయలు
విలసినయట్లు నీవు - విఖ్యాతుడవై
యుండ స్వప్నదేశపత్రిప
నలువగరితి వెలయుమయ్య - యువనీనాథా!

సీ॥ ప్రయాణోత్సుకుండవు - యున్న శౌర్యములపై
స్వారిచేయుటయందు - ధీరుడవు
సాక్షాత్తుండు దేశపు - దిక్కు నిక్కముల
రాజించుసద్ది - కోటి నీవు
స్వాతంత్ర్యమునకు గ్రామ - సింహాసనము నీకు
సమయమ చేటూచు - ఘనుడవు నీవు
పెన్నిధము మున్నిమ - చిన్నివేలవయులు,
కత్తుతో వాడెడి - విభుడవమతిం

తే॥ సుకవిసంఘాసవగాల - సూక్తితతుల
వీను లలరగ వాలించి - వేడ్క మీరగ
పకుడు పడుచు వారల - దనియజేయు
ధన్యచరితుండు వయ్యా యీ - ధరణియందు.

తే॥ పాద్యశీకరములు - పరమశుభా
సౌఖ్య మీ కొక్క సర్వత్రగు - దుర్గమింప
శ్రీకరత్వంబు సేయుట - నీకు నగుట
గమ్యగుణసాంద్ర! శ్రీయుత - రామచంద్ర!

తే॥ మంగళం బగుగావుత! - మానవేంద్ర!
మంగళము గల్గుత! జయ - మంగళంబు!
మంగళము! నీకు సర్వదా - మంగళంబు!
మంగళము లగుగావుత! - సకల జనము.

ఏలూరు

హిందూయువజనసంఘము - సంతోషవార్త

రు 500/-లు ధర్మము

ఆకివీడు కాపురస్థులు, వైశ్యులు, వర్తకులు మరి రాణా శ్రీ పులవర్తి లక్ష్మీనారాయణస్వామిగారు, తమ కుమారుడు అయ్యన్నగారిని శాశ్వత ధర్మకర్తలుగా చేర్పించి యూరోజున రు 500/- లఐదువందల రూపాయలు ధర్మమిచ్చినారని సంతోషముతో తెలియజేయుచున్నాము. ఇందులకు వారికి కృతజ్ఞతాభివందనములు అందజేయుచున్నాము.

మద్దల వెంకటపతి రాజు.
(ధర్మకర్త గ్రంథభాండాగారకార్యదర్శి)

శ్రీకాకుళం మండల ప్రాథమికోపాధ్యాయ మహాసభ

శ్రీ నరసన్నపేట రేంజి ప్రాథమికోపాధ్యాయ సంఘమువారిచే పైనుదహరించిన డివిజనలు మహాసభ 5-1-30 తేదీని నరసన్నపేటలో సమావేశపరుపబడెను. డివిజనునందలి వివిధ ఉపాధ్యాయ ఉపసంఘముల ప్రతినిధులుగా, నియమితులైన ఉపాధ్యాయులును, విద్యాభిమానులును, తాలూకా బోర్డు మెంబర్లును, యితర ప్రేక్షక జనములును సభ నలంకరించిరి. ఆహ్వానసంఘమువారు నరసన్నపేట రేంజి ఉపాధ్యాయ సంఘము ప్రతినిధులకును, ప్రేక్షకులకును, విశేష భోజనసదుపాయములు శ్లాఘనీయముగ యేర్పాటుచేసిరి. అధ్యక్షులుగ నెన్నుకొనబడిన మ॥ రా॥ శ్రీ రావుసాహెబు సామినేని ఆదినారాయణరావు నాయుడుగారు శరీరాస్వస్థతచే సభకు రాజాలనందున శ్రీకాకుళం రేంజి డిప్యూటీ యినస్పెక్టరు గారగు మ॥రా॥శ్రీ జయంతి వెంకటకృష్ణయ్యపంతులు బి. ఏ. యల్. టి. గారు ఆహ్వానసంఘాధ్యక్షులచే కోరబడి అధ్యక్షస్థాన మలంకరించిరి.

దైవప్రార్థన, స్వాగతపద్యములు చదువబడు, అధ్యక్షుని యెన్నిక ముగిసినపిమ్మట ఆహ్వానసంఘాధ్యక్షులగు మ॥ రా॥ శ్రీ దవీరు అనంతజగన్నాధరావుగారు తన యుపన్యాసమును చదివిరి. ఉపన్యాసమందు ఉపాధ్యాయుల కష్టనష్టముల గూర్చియు విద్యాప్రణాళికయందలి మార్పులను గూర్చియు అనేక ముఖ్యమగు విషయములు సమగ్రముగ బహిర్గత మొనర్చబడెను. తరువాత కార్యదర్శి తన వార్షిక నివేదిక విపులముగ చదివిరి. పిమ్మట అధ్యక్షులు తమ ప్రారంభోపన్యాసమును మేఘనిర్ఘోష [illegible] సభ్యులకు వినజెప్పిరి. అందు వారు ప్రాథమిక బడుల గూర్చియు, యుపాధ్యాయుల యోగ్యతలు జీతములు గూర్చియు, ప్రాథమిక బడులకు వ్యాప్తి గాంచుటకు, అనుసరింపదగు మార్గములగూర్చియు, విపులముగ ముచ్చటించిరి. పిమ్మట నరసన్నపేట రేంజి డిప్యూటీ యినస్పెక్టరు గారగు మ॥ రా॥ శ్రీ [illegible]ట్టి [illegible]పంతులు బి. ఏ. యల్. టి. గారు ప్రాథమికపాఠశాలలలో పరిశ్రమ పాఠమును గూర్చి యుపన్యాసమును చదివిరి. ఆరోగ్యశాఖా యినస్పెక్టరు గారు "కలరా"ను గూర్చి, యుపన్యసించిరి. ఇంతటితో సభ వారు విశ్రాంతికొరకు లేచిపోయిరి.

మధ్యాహ్నము మూడు గంటలకు సభ సమావేశమయ్యెను. వస్తుప్రదర్శనము జరుపబడెను. అందులో గెలుపొందినవారికి అధ్యక్షునిచే యోగ్యతాపత్రములు పంచిపెట్టబడెను. చేతిపనులగూర్చి కస్బా హైస్కూలు ద్రవ్యసహాయ బడి యుపాధ్యాయులగు రఘుపాత్రుని రంగనాథంగారును, ప్రాథమిక విద్యాప్రణాళిక సంస్కరణముగూర్చి దేశిరాజు రామదాసుగారును ఉపన్యాసములను చదివిరి. నరసన్నపేట మిడిల్ స్కూలు ప్రధానోపాధ్యాయులగు శ్రీమాన్ దయానిధి దాసుగారు ఉపాధ్యాయుల అలవాట్లు, బోధనాపద్ధతులు, మొదలైన విషయములను గూర్చి తమ అనుభవమునుండి ఉదాహరణ లిచ్చుచు అమూల్య హితబోధ గావించిరి.

ఉపాధ్యాయుల జీతవృద్ధి గూర్చియు, ద్రవ్యసహాయబడుల గ్రాంటు అభివృద్ధి చేయుట గూర్చియు యింక యితర విషయముల గూర్చి తీర్మానములు గావింపబడెను. పిమ్మట సంఘములు, వాటి యుపయోగములు, సంఘీభావము మొదలగు విషయములపై అధ్యక్షులు తమ అంత్యోపన్యాసమున చెప్పిరి. అభినందనపత్రములు చదివిన పిమ్మట అధ్యక్షునకును, ప్రేక్షకులకును, విద్యాభిమానులకును, ప్రతినిధులకును, యితర ఆగంతకులకును, ఆహ్వానసంఘము తరఫున తత్సంఘాధ్యక్షునిచే అభివందనము లర్పింపబడిన పిదప సభ జయప్రదముగ ముగిసెను.

రాత్రి 9½ మొదలు 12½ గంటలవరకు నడగాము [illegible] గారగు బంకుపల్లి కనకాచలం పంతులుగారిచే హరికథాశ్రవణము గావింపబడెను.

స॥ చంద్రశేఖరరావు
కార్యదర్శి ఆహ్వానసంఘము
శ్రీనరసన్నపేట రేంజిప్రాథమికోపాధ్యాయసంఘము.
జలుమూరు.

తిరువాన్కూరు సహకార మహాసభ

(ప్రత్యేకవిలేఖరి)

ఆరవ తిరువాన్కూరు సహకార మహాజనసభ రెండవ దినమున సహకార మండపమున తిరిగి ఉదయము 8 గంటలకు మ॥ రా॥ శ్రీ ఆనరబులు రామదాసు పంతులుగారి అధిపత్యమున సమావేశమైనది. ప్రథమ దినముకంటె రెండవదినము ప్రతినిధుల సంఖ్య వృద్ధియైనది. సుమారు 8 వేలమంది ప్రతినిధులు ప్రేక్షకులు సభాభవనమున కలరు. సహకార తత్వము ఉద్యమ దర్శకములు బోధించుటకు అధ్యక్షులు సహకార ప్రముఖులను యుపన్యసింప గోరిరి.

మ॥ రా॥ శ్రీ ప్రొఫెసరు యస్. కె. రుద్రనారాయణ అయ్యరుగారు విదేశీయ సహకార నాయకులగు సర్ హొరేస్ ప్లంకెట్టుగారు ఐరిషుదేశపు రహితాంగ అభివృద్ధికి వ్యవసాయ అభివృద్ధికి అవలంబించిన మార్గములను సూచించి ఇక్కడను దేశపు ఆర్థిక, నైతిక, రాజకీయ అభివృద్ధికి సహకారోద్యమ మెట్లు తోడ్పడినదో మళయాళభాషలో యుపన్యసించిరి. శ్రీమతి ఆనందవల్లి అమ్మాళ్ యమ్. ఏ. (ప్రొఫెసర్ ఇంగ్లీషు) స్త్రీలు సహకారోద్యమమునకు ఎట్లు తోడ్పడగలరో సూచించి సహకార సౌధ్య ఉద్యమమునకు ఇంగ్లాండులో స్త్రీలే యెక్కువ కృషిచేసిరనియు, భారతదేశమున గూడ ఉద్యమ అభివృద్ధికి, సౌధ్య అభివృద్ధికి ప్రభుత్వమువారు స్త్రీ ప్రచారకులను నియోగించి గృహపరిశ్రమల యభివృద్ధికి ప్రత్యేక స్త్రీ సహకార సంఘములను నెలకొలుపుటకు సహకారులు కృషిసలుపవలసినదిగా మళయాళభాషలో యుపన్యసించిరి.

పిమ్మట శ్రీయుత వరసింహదేవర సత్యనారాయణగారు (ఆలమూరు) ఆంగ్లమున గంటసేపు గంభీరోపన్యాస మొసగిరి. ప్రతివాక్యమును మళయాళభాషలోనికి పండిట్ కుమార్‌గారిచే తర్జుమా చేయబడినది. సహకారోద్యమము ప్రజల దారిద్ర్య విచ్ఛిన్నతకు, స్వదేశవస్తు యుత్పత్తికి, వ్యాప్తికి, ఎటుల తోడ్పడగలదో సూచించిరి. పరదేశములలో వ్యక్తుల స్వతంత్రమైన ధనమును, వ్యాపారమును ఒక ఆర్థికతాద్రియులో సహకారసంస్థలు పరస్పరసహకార మూలమున సంఘలాభమును వృద్ధిపరచి సంఘము సమానాయ లాభముతో దారిద్ర్యమును నిర్మూలనము చేసియు విద్యాసంస్థలు నెలకొల్పియు, క్రొత్త ఫ్యాక్టరీలు నిర్మాణము చేసి వేలకొలది కార్మికులకు వృత్తికలిగించియు సాంఘిక ఆర్థిక రాజకీయాభ్యుదయమునకు యెటుల తోడ్పడుచున్నదియు యుదాహరణపూర్వకముగ చూపించిరి. 150 సంవత్సరముల బ్రిటిషు పరిపాలనకాలములో పాశ్చాత్యదేశీయ ధనవ్యాసుల వర్తక పోటీకి తాళలేక, హైందవవ్యాపారస్థుడు, కర్షకుడు, వృత్తిదారుడు, ఎటుల నిరంతరదారిద్ర్యమున క్రుంగుచున్నాడో వివరించి చెప్పిరి. వృత్తిభేదముతో గ్రామములకు, పట్టణములకు అనుబంధము లేక, రాజకీయదాస్యముతో పాటు ఆర్థికపారతంత్ర్యము, విప్లవోద్ధృత దివిటీలను యెటుల హెచ్చుచున్నదియు తెలిపి, వృత్తులు నశించినటులనే, వ్యవసాయశిల్పముకూడ నేటి దుర్భరమగుచున్నది, పరదేశ సహకారంగము, దేశీయ రైతులు పండించెడు పంటకంటె, 3 రెట్లు 8 రెట్లు పండించుటచే గాక, హిందూదేశమునకు ధాన్యము, పత్తి, పంచదార, గోధుమలు తక్కువధరలకు పంపగలుగుచున్నారనియు, దేశీయులు పరదేశవస్తువులు చవుకగ దొరకుచున్నవని స్వదేశవస్తువులను దుస్తులను విడిచిరి, చవుకగ భోజనపదార్థములు దొరకుచున్నవని హైందవులు పరదేశధాన్యము, గోధుమలు దిగుమతిచేసుకొనుట ప్రారంభించిన యింకొక పాతికసంవత్సరములలో దేశీయ వృత్తులు నశించినట్లుగనే దేశీయపంటలుగూడ నశింపగలవని తెల్పిరి. రాజకీయ ఆర్థికస్వాతంత్ర్యమునకు సహకారసంస్థలు ఐర్లండులోను, డెన్మార్కులోను, ఈజిప్టులోను, యెటుల తోడ్పడినది సూచించి, భారతదేశ సహకారులు కూడ సహకార సంఘములను కేవలము పరపతి వ్యాపారసంఘముల క్రిందనే నిర్వహించుటలో తృప్తిచెందక సహకార సౌధ్యసంఘములు పరదేశవస్తు క్రయవిక్రయ సంఘములుగ యుండక పాశ్చాత్యవస్తువ్యాప్తికి ఏజంట్లుగ తయారుగాక దేశీయ వస్తువ్యాప్తికి నిలయములుగ చేసి ప్రజల ఆర్థిక రాజకీయ అభివృద్ధికి తోడ్పడునట్లు పనిచేయవలసినదిగా యుద్బోధించిరి. స్వతంత్ర దేశసంస్థానప్రజలు బ్రిటిష్ ఇండియాలోని ప్రజలకంటె యెక్కువ స్వాతంత్ర్యత ప్రభుత్వోదయము కొరకు పాటుపడుట కవకాశముకలదనియు బ్రిటిషు ఇండియాలోని ప్రజలకంటె తిరువాన్కూరు రాజ్యప్రజలు విద్యావిషయమున చాల అగ్రస్థానము నలంకరించుచున్నారనియు, బ్రిటిషు ఇండియాలో నూటికి 7 గురుమాత్రమే అక్షరాస్యులుగ యుండ యీ సంస్థానమున నూటికి 40 మంది విద్యాసిద్ధిగల వారలు కలరనియు బ్రిటిషు ఇండియాలోని ఒక పెద్దజిల్లాకంటె యెక్కువలేని విస్తీర్ణముగల యీ దేశములో 6 దినపత్రికలు, 101 వార, మాసపత్రికలు దేశభాషలో వెలువడుచుండుట యీదేశ ప్రజలలో యెట్టి విద్యావ్యాప్తి కలుగుచున్నదియు ప్రకటించి విద్యార్థులు తమ విజ్ఞానమును సార్థకపరచుటకు విజ్ఞానజ్యోతి దేశమున మారుమూల వెలిగించి ప్రజల దారిద్ర్యము విచ్ఛిన్నతకు, సహకారసంస్థలద్వారా నూతన పరిశ్రమలు నెలకొల్పియు, గృహపరిశ్రమల ప్రోత్సహించియు, ఆధునిక శాస్త్రపరిశోధనల ద్వారా లంభించిన నూతన పరికరముల నుపయోగించి వ్యవసాయ యభివృద్ధికి పండించిన పంటలకు సరసమైన రేటు దొరకుటకు రైతు సహకారసంఘములు విరివిగ దేశములో స్థాపించియు ప్రజలను ఆర్థికదాస్యము నుండియు రాజకీయ పారతంత్ర్యము నుండియు యుద్ధరించవలసినదిగా యుద్బోధించిరి. శ్రీయుత సత్యనారాయణగారి యుపన్యాసము సహకారులలో నూతన భావములను కలుగజేసినది. జాతీయవాదులు సహకారోద్యమమునకు చేయవలసిన కృషి నూతన దృక్పథమున యుపన్యాసకులు తెలిపిరి.



యుక్తోపన్యాసములు మాలవీయ యచ్చట ప్రచారకులలో యొక్క తీర్మానము గలుగజేసినది. సభాధ్యక్షులగు శ్రీయుత రామదాసు పంతులుగారు నాటి ఉదయము కార్యక్రమమునకు సమాప్తి చెప్పుచు, ఉపన్యాసకుల విషయమై తాము ముందుగ ప్రసంగించుట మాని వేసిరనియు, యుపన్యాసానంతరము సభకులే యుపన్యాసముల స్మరింపగలరని యపేక్షించిరనియు, యజ్ఞనారాయణ అయ్యరుగారు, ఆనందపల్లి అమ్మన్న, యుపాధ్యాయులు గాద యూన్నమ తత్వమును సుబోధకముగ బోధించిరనియు, ప్రత్యేక స్త్రీ సంఘములు స్థాపించుటకు తాము ఉపన్యాసకురాలి యుద్బోధించు చనియు, స్త్రీ పురుష వివక్షలేకుండ సంఘములు స్థాపింపబడవలెననియు, అందరకు సమాన హక్కులు కలవనియు, కులసంఘములు, జాతిసంఘములు ఉద్యమమున కంతరాయకరములు, ప్రత్యేక స్త్రీసంఘములుకూడ అనవసరములని చెప్పి, యెక్కువమంది స్త్రీలుకూడ యుద్యమమున చేరి యుద్యమ పురోభివృద్ధికి తోడ్పడవలసినదిగా ప్రార్థించిరి. తామునాటి ప్రసంగమును సంపూర్తిచేయలేకపోయినను, రేపు, సత్య నారాయణగారు జాతీయ పురోభివృద్ధి మహాకార్యమునెట్లు తోడ్పడగలదో వివరించిన ప్రసంగము ప్రశంసాపాత్రముగ యున్నదనియు, సత్యనారాయణగారు కేవలము యుపన్యాసకులేగాక వివిధ సహకార సంస్థలలో పాల్గొని యుద్యమ పురోభివృద్ధి ఆంధ్ర దేశమున యెట్టి అద్భుతముగ కృషి సలుపుచున్నదియు తెలియజేసి, జాతియొక్కయు జాతీయ పురోభివృద్ధి మహాకార్యము యుపచరించనట్టి మహాకార్య [illegible] సలుప కలసినదిగా ప్రార్థించు తీర్మానముతో సభ సమాప్తి గావించిరి.

మధ్యాహ్నము 3 గంటలకు తిరిగి మహాసభ సమావేశమైనది. కార్యాలోచన సభవారు ప్రవేశపెట్టిన 30 తీర్మానములు సభలో చర్చింపబడి ఆమోదింపబడినవి. అందు ప్రధాన తీర్మానములు — 1 భూమి తనఖా బ్యాంకు యొకటి స్థాపింపవలసినదిగా సభవారు ప్రభుత్వమువారిని కోరిరి. 2 తిరువనంతపురము సెంట్రలు బ్యాంకు వడ్డీరేటు 8½ నుంచి 7½ కి తగ్గింపవలసినదిగా సభవారు తీర్మానించిరి. 3 పట్టణ బ్యాంకులలో బంగారు నగల తాకట్టుపైన అప్పుల మంజూరు చేయుటకు తీర్మానింపబడినది 4. సంస్థానమువారు రిజిస్ట్రారు డిపార్టుమెంటు ద్వారా యిచ్చుచున్నట్టి కాలీ అప్పులు సహకార సంస్థలద్వారా యీయవలసినదిగా కోరిరి. (5) [illegible] ప్రకటించిన విద్యాశాఖ డైరక్టరుగారి సర్క్యులరు యుపసంహరించవలసినదిగా ప్రభుత్వమువారిని కోరుచు, యుపాధ్యాయులు యుద్యమములో పాల్గొనుటకు యెట్టి యవకాశము కలుగజేయవలసినదిగా దర్బారువారిని కోరిరి 6 తిరువాన్కూరు సహకార రిజిస్ట్రారు ప్రచారము నిమిత్తము కొంత ద్రవ్య విరాళము, ప్రైవేటు కమిటీ సభ్యుల శిక్షణ [illegible] ఫలితముగా [illegible] 7 [illegible] కేంద్రములలో [illegible] వ్యాపారము వృద్ధిచెందుటకు [illegible] సంస్థలు తోడ్పడవలసినదిగా సభవారు తీర్మానించిరి. 8 అదర్శకముగ తిరువాన్కూరు రాజ్యములో గ్రామ [illegible] కేంద్ర సంఘములు పనిచేయుటకు, ప్రభుత్వమువారు ధనసహాయము చేయవలసినదనియు, యింగ్లీషుగాను సహకార ఉన్నత ఉద్యోగములలో నున్న వారిని యిరువురను, యిదివరలో అదర్శకముగా పనిచేయుచున్న, [illegible], పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లి గూడెము కోయంబత్తూరుజిల్లా రామనాథపురము, ప్రదేశములకు పంపించి గ్రహించుటకు ఏర్పాటు చేయవలసినదిగా సభవారు తీర్మానించిరి. 9. ఉద్యమాభివృద్ధి విషయమై పాటుపడుచున్న మహారాజుల వారిని అభినందించుచు సభలో అందరు నిలబడి తీర్మానము ఏకగ్రీవముగా ఆమోదించిరి. ఇదిగాక తీర్మానములతో సభ సాయంత్రము 7 గంటలకు ముగిసెను. అన్ని కులముల ఉపన్యాసములందు, జాతి, కుల, మత విభేదములేక యుద్యమము ప్రజాభ్యుదయమునకు తోడ్పడునట్లు కృషి సలుపవలసినదిగా సహకారులను ప్రార్థించి [illegible] వందనము లర్పించిరి ఆహ్వాన సంఘాధ్యక్షులు, ఆంధ్రదేశమునుండి మదరాసునుండి వచ్చిన ప్రతినిధులకు వందనము లర్పించి, సభను జయప్రదముగా [illegible] వివిధ సంఘములకు వందనము లర్పించిరి. [illegible] వారు మహారాజశ్రీ రామదాసు పంతులుగారు, సత్యనారాయణగారు [illegible] త్రివేంద్రము వెళ్లిరి. [illegible] సుబ్రహ్మణ్యము అయ్యరుగారు [illegible] తిరువాన్కూరులో [illegible] నందు 18, 14 తేదీలలో సంఘముగారు సత్యనారాయణగారు యుపన్యసించెదరు.

ఏలూరు

జనవరి 12:—10వ తేది శుక్రవారము ఏలూరులోని వర్తక సమాజమునకు నూతనశకము ప్రారంభమయినదని చెప్పదగియున్నది. శ్రీ జనార్దనస్వామి కన్యకాపరమేశ్వరీ అమ్మవారు మొదలగు స్థిరప్రతిష్ఠలకు మేళతాళములు భగవద్భక్తులకు సముచితము అని చెప్పదగిన శ్రీయుత మానేపల్లి సూర్యనారాయణ శ్రేష్ఠిగారివలన మూడులక్షల యేబదివేల ద్రవ్యము శాశ్వతముగా పెట్టబడుటకు ప్రతిపాలన స్థిరాస్తులవలన వచ్చు ఆదాయము నాల్గు సంవత్సరములను అభివృద్ధిమార్గములచే నిల్పుబడి చేయుము గావింపబడిన తీర్మానముయొక్క ప్రథమ సంవత్సరోత్సవము గుంటూరువాస్తవ్యులు వద్ది వెంకటసుబ్బయ్య శ్రేష్ఠిగారి అధ్యక్షత క్రింద ఘనముగా జరుపబడినది ప్రతిసంవత్సరము పట్టణమందలి ప్రముఖుల అధ్యక్షతక్రింద జరుపబడునట్లు ఏర్పాటు గావింపబడినది.

అనాటిసభాభవనము 100,00 (లక్షరూప్యముల) తో నిర్మించుటకు ఏర్పాటు గావింపబడిన శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరీ అమ్మవారి ధర్మశాలకై యిచ్చిన పెక్కు రూప్యములను కొనబడిన ప్రాంతస్థలములను చూచి ఎంతయు సంతోషించిరి. అ స్థలముల వివరములను, అందు నిర్మింపబడు కట్టడముల వివరమును శ్రీయుత సూర్యనారాయణ శ్రేష్ఠిగారి యుపన్యాసమునందు వివరింపబడియున్నది. ఆనాటిసభలో అధ్యక్షులు యీ యుద్యమమును యోజించిన శ్రీ సూర్యనారాయణ శ్రేష్ఠిగారి నెంతయు కొనియాడిరి. ఇట్టి ఒకానొక వ్యక్తివలన ఒక్కొక్క ప్రతిష్ఠ చిరకాలస్థాయిగా ఒక్కొక్క యుగమునందు సంభవించుచుండునని ప్రశంసించిరి. ఆ యుత్సాహమును ప్రజలయందు గలిగిన యీ అధినివేశనము ధర్మశాలా నిర్మాణకార్యమందు యుపయోగించుటకై దేవాలయ పరిపాలనము శ్రద్ధతో గావించుటకై ధర్మదాతలయిన శ్రీయుత మోటే గంగరాజు జమీందారుగారు ప్రతి శుక్రవారంనాడు సాయంత్రం 6 గంటలకు శ్రీ జనార్దనస్వామి ఆలయమునకు వచ్చి పరిపాలనా కార్యక్రమమును తోడి ప్రజలతో సంప్రదించి అభివృద్ధికి తెచ్చుటకు పూనుకొనుట శుభదాయకము.

(ఒకవిలేఖరి)

నేషనల్ యిండియన్ లైఫుయిన్షూరెన్సుకంపెని లిమిటెడ్.

సామాన్య రేట్లతో స్థిరమైనట్టియు
అభివృద్ధిచెందునట్టి కంపెని
మానేజిమెంటు క్లుప్తముగను
తెలివిగను చేయబడును బలమైనడ్ టర్లు

నేషనలు యిండియను పాలసీదారులు కులమైనది అనగ
మీకును ఆరోగ్యమున్నంతకాలము ప్రీమియములు మాత్రం కట్టుచున్నచో పాలసీ తీర్మానముగానీ మీకు గాని, చనిపోయినప్పుడు మీసంతతి వారికి గాని ఇన్సూరెన్సు మొత్తమును యిచ్చివేయును కష్టమైన నిర్బంధములు లేవు

ఏజంట్లుగా ఉండుటకు ...వారలకు ఈ క్రిందివారికి వ్రాయవలెను

టి. వి. రాఘవయ్య యమ్.ఏ.,

హెడ్డాఫీసు కలకత్తా చీఫ్ ఏజంట్సు,
2-2 గాంధీ రోడ్, నర్సాపురం, బెజవాడ

బరంపురం

ఖారామసాలా స్వర్ణకేతకి

బజారులో విక్రయింపబడు అన్నిరకముల కన్న ప్రశస్తమయినది. సువాసన, రుచి, పరిశుద్ధతలకు గ్యారంటీ యివ్వబడును. శాస్త్రోక్తముగా పరిశుద్ధముగా శుద్ధపర్చ... 4) ఔ పాను 1 కి రూ 1-0-0
...సుగంధస్నానపొడి, మిఠాయిసాలా. ...దొరకును. వర్తకులకు మంచి కమిషన్ యివ్వబడును.

కాళ్ల సీతారామస్వామి.

స్వర్ణ భాండాగారము, బరంపురం. (గంజాం)

మూడువస్తువులు

మనకు సహాయముచేయునవి యేవనగా,
దేశమున కుపకారము చేయుట.

మూడువస్తువులను కొనుడు. సువాసన గల్గిన చిట్టాముదము, ...పోమేడ్, వైద్యసంబంధమైన దంతధావనపొడి పెండలైనవి.

చిట్టాముదమునందు చుట్టను చూడుడు

1930 సం॥ మార్చి నెలవరకు ఒక కత్తెరమార్కు పికర్టు పెట్టె యుచితముగ మూడు ఫాలీదంతధావనపొడి డబ్బాలకు యివ్వబడును.

SIVAW & Co. 19, Corporation St., Calcutta.

అపూర్వమైన రకము

సీమకమలములకు, మణులకు

న్యాయమైన ధరల షాప్పున


ఈ బిరుదవిలాసమునకు వ్రాయుడు, లేక ఖుద్దున విచారణ చేయుడు. 187-8

పురుషోత్తందాసు, హరిలాల్ & సన్

టెలిగ్రాఫిక్ విలాసము "ఓపల్" ఫోను నెం 8477

పార్కుటౌను, మద్రాసు.

అచ్చుయంత్రములకు సుప్రసిద్ధమైన భవనము
అమెరికాలో కని పెట్టబడినది.



కె. ఎం. కె. మాతనమాడల్ డబల్ రాయల్, అండు డబల్ ... చక్రములు, ... అమెరికన్ అచ్చుయంత్రములు, అచ్చుపెట్టెలు చేయు మిషినులు మొదలైనవి వచ్చి పరిశీలింప కోరుచున్నాము.

ప్రదర్శనగదులు, నెం 123/124 మూర్ వీధి
మద్రాసు మాచ్ ఫ్యాక్టరి, జి. టి. మద్రాసు.



క్రుషన్ సాల్టులు

ఐరోపాఖండములో ప్రతి సంవత్సరమును వేలకొలది వ్యాధిగ్రస్తులు పోయి భూమినుండి ఉద్భవించు జలమును త్రాగు ప్రదేశములు కొన్ని కలవు. ఈ జలమునందు కొన్ని అమూల్యములైన ఖనిజములునుండి రోగుల కారోగ్యము నొసంగును. అమితభాగ్యవంతులు, యువరాజులు, వర్తకులు మున్నగువారు మాత్రమే సుప్రసిద్ధములైన యీ చెలమ లున్నస్థలములకు పోగల్గుదురు.

క్రుషన్ సాల్టులందు గూడ యీ చెలమలందలి జలమునకువలెనే లోహసంబంధమైన ఉప్పులు కలిసియున్నవి. ప్రతిరోజును ఉదయమున క్రుషన్‌సాల్టులకు కొంచెము వేడినీరు చేర్చి త్రాగుచుండినచో ఐరోపాలో నట్టిజల ముండుస్థలములకు వేలకొలదిరూప్యములు ఖర్చుచేసి వెళ్లినపుడు కలుగునంత లాభమును పొందగలరు.

క్రుషన్ సాల్టులందు విశేషములైన ఉప్పులు కలియును. అవి ఉదరమునకు, కాలేయమునకు, కిడ్నీలకు, పేగులకు, నరములకు మేలు కల్గించును. మలబద్ధమునకు, అశక్తతకు, తలనొప్పికి, అజీర్తికి, ఏమురువాయువులకు, తుంటిలోని నొప్పులకుగూడ వానిని సేవింపవచ్చును

మీకు వ్యాధి గలిగియున్నట్లు తోచినచో వేడినీటిలో క్రుషనును కొంచెముగా కలిపి త్రాగుడు. కొలదిదినములలో మీరు సుఖమును, ఆరోగ్యమును పొందగలరు.




ఎగుమతి చేయునపుడు చేతితో తాకబడదు.

KRUSCHEN SALTS

ఇ గ్రిఫిత్సు హ్యూస్సు లిమిటెడ్,
స్థాపితము 1756
మాంచెస్టర్, ఇంగ్లాండు

నేషనల్ గాస్ ఇంజన్ కో., లిమిటెడ్., అష్టన్ - అండర్ లైన్, , ఇంగ్లాండు

నేషనల్ ట్యూబ్ స్టార్టింగు క్రూడ్ - ఆయిల్ ఇంజనులు



నమ్మకమైనవి
మితవ్యయమైనవి
సుందమైనవి

చౌకరకపు చమురులు అతితక్కువగా ఖర్చగును పనిచేయునట్టి భాగములు కొన్ని మేలవు

నిర్మాణమునందు మిక్కిలి విలువగల వస్తువులే ఉపయోగింపబడియున్నవి.

ఆల్ఫ్రెడ్ హర్బర్టు (ఇండియా), లిమిటెడ్.,

ఏజంట్లు — పారి & కో., లిమిటెడ్., — ఫష్టు లైను బీచ్, మదరాసు

Sub Agents: THE ANDHRA ENGINEERING Co., BEZWADA
for Ganjam, Vizagapatam, Godavary, Kistna, Guntur District

Printed and Published by K. Nageswara Rao Editor Andhrapatrika Power Press 6 & 7 Thambu Chetty Street, Madras.